జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 07 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 183 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:29 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఓటరు జాబితాలో సమగ్ర సవరణపై ఈసీ కసరత్తు!

**బిహార్ తరహా దేశవ్యాప్త అమలుకు సంసిద్ధత**
**సెప్టెంబర్ 10న ఎన్నికల సంఘం కీలక భేటీ!**

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): బిహార్‌లో ఇటీవల ఓటరు జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన ఎన్నికల సంఘం, ఇప్పుడు దేశవ్యాప్తంగా చేపట్టాలని

మిగతా1 2లో..

## 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు

**భూటాన్‌లో రూ. 6 వేల కోట్ల పెట్టుబడులు**
**అదానీ పవర్ సంస్థ కీలక ఒప్పందం**

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): అదానీ పవర్, యుటిలిటీ డ్రక్ గ్రీన్ పవర్ కంపెనీలు కలిసి సంయుక్తంగా భూటాన్‌లో 570 మెగావాట్ల జల విద్యుత్

మిగతా 2లో..

# పులకించిన భక్తజనం



## శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం

- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పండగశోభ
- మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జనం పూర్తి
- 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ
- ప్రశాంతంగా సాగిన నిమజ్జోనోత్సవాలు
- గంగ ఒడికి చేరిన బాలాపూర్ గణేశుడు
- రిచ్‌మండ్ విల్లాలో అద్భుతం
- రూ.2.32 కోట్లు పలికిన గణేశ్ లడ్డూ ధర
- రాష్ట్రవ్యాప్తంగా నిమజ్జనాలు
- ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనంతో ముగిసిన తొలిఘట్టం
- ఉదయం వరకు నిమజ్జనాలు సాగుతాయన్న డీజీపీ

**తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం ఆద్యంతం భక్తజనుల సందడి మధ్య ఘనంగా ముగిసింది. 10 రోజుల పాటు భక్తుల నీరాజనాలు పూజలు అందుకున్న భారీ విఘ్న నాయకుడు గంగమ్మ ఒడికి చేరుకోవడంతో నిమజ్జన కార్యక్రమంలో మహా క్రతువు ముగిసింది. 69 అడుగుల ఎత్తులో భారీ కాయుడైన, బొజ్జ గణపయ్య సాగర్ గర్భంలో నిమజ్జనమయ్యాడు. ఈ సందర దృశ్యాన్ని కన్నులారా చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు బారులు తీరారు.**

హైదరాబాద్,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన పక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు

మిగతా 2లో..



## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

**ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సీఎం**
**భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు**

హైదరాబాద్,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు.

మిగతా 2లో..







## ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్

**ఉత్తమ నటిగా రష్మిక**
**అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక**

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా వేడుక దుబాయ్‌లో అట్టహాసంగా జరుగుతోంది. డ్యాన్స్‌లతో తారలు సందడి చేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన తెలుగు, కన్నడ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో

మిగతా 12లో..

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

**జీఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ**
**ధరలు దిగివచ్చి.. సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ– తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

మిగతా 2లో..



## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

**యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత**

యాదగిరిగుట్ట, సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): ఆదివారం రాత్రి సంపూర్ణ చందగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు– అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ

మిగతా 12లో..

## కెనడా నుంచే ఖలిస్థాన్ గ్రూపులకు నిధులు

**కెనడా ఆర్థిక శాఖ నివేదికలో వెల్లడి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థలకు తమ దేశంలోనే నిధులు అందుతున్నాయనే విషయాన్ని కెనడా తొలిసారి అంగీకరించింది. అవి తమ భూభాగం నుంచే ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపింది. కెనడాతోపాటు ఇతర దేశాల్లో ఖలిస్థానీ గ్రూపులు నిధులు సేకరిస్తున్నాయని కెనడా ఆర్థికశాఖ ఓ నివేదిక విడుదల చేసింది.

మిగతా 12లో..

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు

**కేటీఆర్, హరీష్‌రావులతో మంతనాలు**



గజ్వేల్,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ– అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు–చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు– తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ–ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ– అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు– తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు– సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు– సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు– తెలుస్తోంది.

మిగతా 12లో..



## ట్రంప్ భావాలను అభినందిస్తున్నా..

- వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉంటాం
- భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకునే కలయిక
- ట్రంప్ వ్యాఖ్యలపై నరేంద్ర మోడీ స్పందన
- ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం!
- ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్
- ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చ

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): నరేంద్ర మోడీ, డొనాల్డ్ ట్రంప్ నిన్నటి మొన్నటి ప్రాణ స్నేహితుల్లా మెలిగారు. ఇపుడు శత్రువుల్లా కలబడుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్.. మోడీని గొప్ప ప్రధాని అంటూ పొగడటంతో దానికి మోడీ స్పందించారు. ముఖ్యంగా భారత్–అమెరికా బంధం చాలా సానుకూలమైందన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉంటామని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. అంతేకాదు ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇరు దేశాల సంబంధాలపై కూడా సానుకూల పరిణామాలను అభినందించారు.

మిగతా 12లో..

# సంపాదకీయం


## ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కెంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది. షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేధావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లను అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు- చైనా ఐదేళ్ల కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్ దారుణంగా వేటు- వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యంగా తయారైందని, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననే నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రను భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులకైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమవుతోందని వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థ్యం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. నీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోదీల అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు- వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగాని విరోధులు కాద న్నది ఉమ్మడి సూత్రీగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని నీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను నిర్దిష్ట సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ వైఖరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటాన్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్ధం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరికాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతకడం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

మొదటిపేజీ తరువాయి..

'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినట్లుతెలిపారు.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయంతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ



అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనలను దాటిలో కొతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

## నిమజ్జనోత్సవాల్లో సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జన వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు- సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జన ఏర్పాట్లు- పరిశీలించారు.

రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

# పులకించిన భక్తజనం

మొదటిపేజీ తరువాయి..

తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టెలిఫోన్ భవన్, తెలుగుతల్లి +-లఫ్టైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివిని ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు ఆఖరిపూజను వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చారు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం.



కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేశుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సర్వాంగ సుందరంగా 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ పర్క్, -టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి +-లఫ్టైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలాది గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహాగణపతితో పాటు- అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట

ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బాలాపూర్ గణేశుడి లడ్డూ మరోసారి భారీ ధర పలికింది. గత రికార్డులను బ్రేక్‌చేస్తూ వేలం పాటలో రూ.35 లక్షలకు కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇది గతేడాదికంటే రూ. 4.99 లక్షలు అధికం. 2024లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితికి చెందిన కొలను శంకర్ రెడ్డి రూ.30.01 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ గణేశుడి ఊరేగింపు తర్వాత గ్రామంలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించారు. ఇందులో మొత్తం 38 మంది పాల్గొన్నారు. వారిలో ఏడుగురు స్థానికేతరులు ఉన్నారు. భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగాయి. హుస్సేన్ సాగర్‌లో.. ప్రసిద్ధ బాలాపూర్ గణేశ్ నిమజ్జన ప్రక్రియ పూర్తయింది. క్రేన్ 12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు, కోలాటాలు, నృత్యాల మధ్యచేరుకున్న గణపతిని గంగ ఒడికి చేర్చారు.అనుకున్న సమయానికి ఖైరతాబాద్, బాలాపూర్ గణేశుల నిమజ్జనం పూర్తయింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉందని దశరథగౌడ్ పేర్కొన్నారు. బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఆరేళ్లుగా ప్రయత్నిస్తున్నా లడ్డూ విజేత లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ గణేశుడి లడ్డూ దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాలాపూర్ గణేశ్ అంటే తనకు చాలా ఇష్టమని, గత కొన్నేండ్ల నుంచి ఇక్కడికి వస్తున్నట్లు- పేర్కొన్నారు. ఇవాళ ఆ భగవంతుడు నాకు లడ్డూను దక్కించాడు.. చాలా సంతోషంగా ఉందని లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. లడ్డూ విజేత దశరథ గౌడ్‌ను ఉత్సవ కమిటీ- సన్మానించింది. రూ. 35 లక్షల నగదును ఉత్సవ కమిటీకి దశరథ గౌడ్ అందించారు. రాష్ట్రంలో

తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్ బండ్‌కు భారీగా గణనాథులు, భక్తులు తరలి వచ్చారు. సచివాలయ పరసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వాతావరణం చల్లబడటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వైభవంగా సాగుతోంది. నవరాత్రి ఉత్సవాల్లో ఆందుకోవడాలు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు నిమజ్జనానికి తరలిస్తున్నారు. వివిధ రూపాల్లో ఏర్పాటు- చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు బేగంబజార్ నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలి వెళ్తున్నాయి. హనుమాన్, నరసింహా, వేంకటేశ్వరుడు, శ్రీకృష్ణుడు, శివుడి రూపాల్లో ఉన్న భారీ గణనాథుడి ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు నగరం వేది-కైందన్నారు. అర్ధరాత్రి 12 గంటలోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో పని చేస్తున్నట్లు- తెలిపారు. సిబ్బంది కృషి వల్ల అంతా బాగా జరుగుతోందన్న ఆయన.. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాథుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ.1.87 కోట్లు- పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32 కోట్లు- పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ- సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటు-చేసిన ట్రస్టు తరఫున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరి సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నిమజ్జనం ముగిసిన అనంతరం డీజీపీ జితేందర్ మీడియాతో మాట్లాడారు. విజయవంతంగా ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం ముగిసింది. గత ఐదేళ్ల నుంచి విజయవంతంగా నిమజ్జనం సాగుతుంది. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిమజ్జన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. బాలాపూర్ గణేశ్ కూడా నిమజ్జనానికి బయలుదేరింది.. సాయంత్రం 4 గంటల్లోపు బాలాపూర్ గణనాథుడు నిమజ్జనం అవుతుంది. సాయంత్రం ట్యాంక్ బండ్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో నిమజ్జనాలను వినాయకులు తీసుకొస్తున్నారు. ప్రజలు, మండపాల్లో వినాయకుడిని త్వరగా నిమజ్జనానికి తీసుకు రావాలి. పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తులు ముందుకు వెళ్లాలని డీజీపీ సూచించారు. నిమజ్జన ప్రక్రియ నేపథ్యంలో హైదరాబాద్ నగరమంతా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామన్నారు. 8 వేల మంది పోలీసులను ఇతర జిల్లాల నుంచి తెప్పించి భద్రతా ఏర్పాటు- చేశాం. రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌లో బందోబస్తు పెట్టాం. ఎప్పటికప్పుడు నిమజ్జనాల ప్రక్రియను డీజీపీ ఆఫీసులో, బంజారాహిల్స్ ఐసీసీలో మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ భైంసాలో నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. వరంగల్ జిల్లాలో నిన్న నిమజ్జనం పూర్తయింది. రాష్ట్రంలో 1.60 లక్షల విగ్రహాలు పెట్టారు.. 80వేలు పూర్తయ్యాయి... 36 వేలు పెండింగ్ ఉన్నాయి.. ఇంకా నిమజ్జనాలు కొనసాగుతున్నయని డీజీపీ తెలిపారు

## ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

**ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ, పునరావాలు చేపట్టాలి**

**కేంద్రానికి సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్**

న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి): ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభావిత రాష్ట్రాలన్నింటిలోనూ సీపీఐ(ఎం) బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, ఆయా రాష్ట్రాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని సీపీఐ(ఎం) తన కార్యకర్తలందరికీ పిలుపునిచ్చింది. బాధిత ప్రజలకు సహాయం అందించడానికి నిధులు సేకరించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ భారీ వర్షాలు, వరదలు మరియు కొండచరియలతో అతలాకుతలమవుతున్నాయని తెలిపారు. ఈ తీవ్ర విపత్తులో ప్రాణనష్టం సంభవించడం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంజాబ్ అత్యంత ప్రభావితమైందని, రాష్ట్రంలోని 23 జిల్లాలు వరదల బారిన పడ్డాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, రాష్ట్రంలోని 1655 గ్రామాల్లోని సుమారు 3 లక్షల ఎకరాల పంటలు పాక్షికంగా లేదా పూర్తిగా మునిగిపోయాయని, 4 లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమైనట్లు- పేర్కొన్నారు. అనేక ఆనకట్టల నుండి విడుదల చేయబడిన మిగులు నీటితో పాటు- భారీ వర్షాలు బియాస్, స+÷-లెజ్, రావి మరియు ఘగ్గర్ నదులు పొంగిపొర్లాయని తెలిపారు. ఫలితంగా వరద పంజాబ్, హర్యానాలలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. హర్యానాలో 12 జిల్లాల్లోని 1,402 గ్రామాలలో విస్తరించి ఉన్న దాదాపు 2.5 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో కుండపోత వర్షం, వరదల కారణంగా వేల ఎకరాల వరి నేలకొరిగిందని, 170 మందికి పైగా మరణించినట్లు- సమాచారముందని తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో కూడా విస్తృత నష్టం జరిగిందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 320 మందికి పైగా మరణించడంతో పాటు-, చాలా మంది గల్లంతు అయినట్లు- సమాచారముందని తెలిపారు. ప్రజా మౌలిక సదుపాయాలు, భూమి మరియు ఇళ్లు, పశువులు, పండ్ల చెట్లు-, నిలబడి ఉన్న పంట వాహనాలు, గోశాలలు భారీగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. సిమ్లా మరియు కులులోని ఆపిల్ తోటలు నాశనమయ్యాయని, దాదాపు 25,000 ఎకరాల ఉద్యానవన భూమికి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఉత్తరాఖండ్ కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది గల్లంతు అయినట్లు- నివేదికలు వెలువడ్డాయని తెలిపారు.

## ఓటరు జాబితాలో సమగ్ర సవరణపై ఈసీ కసరత్తు!


మొదటిపేజీ తరువాయి..

యోచిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రతినిధులతో దేశవ్యాప్త అమలుకు సంబంధించిన సంసిద్ధతపై చర్చించనుంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు శనివారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు వచ్చే వారం రాష్ట్ర ప్రతినిధులతో చర్చించనున్నట్లు చెప్పారు.పోల్ అథారిటీ బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 10న జరగనున్న సమావేశం ప్రాముఖ్యాన్ని సంతరించుకుందని అధికారులు తెలిపారు. ఫిబ్రవరిలో జ్ఞానేశ్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది మూడ %ఱజు%ల సమావేశం. బీహార్ తర్వాత, దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం స్పెషల్ రివిజన్ నిర్వహించనుందని పేర్కొన్నారు.2026లో అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో 2025 చివర్లో ఈ కసరత్తు ప్రారంభించే అవకాశం ఉంది. బీహార్‌లో ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో దీన్ని మరింత పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఎన్నికల అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు ఆరా తీయనున్నారు. అక్రమ వలసదారులను తొలగించడంతోపాటు ఓటరు జాబితా సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా వివిధ చర్యలు తీసుకోనున్నారు. బంగ్లాదేశ్, మయన్మార్ అక్రమ వలసదారులపై వివిధ రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటున్న వేళ ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అయితే బీహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ చేపట్టాయి. ఈ క్రమంలోనే ఇటీవల ఢిల్లీ, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల సీఈవోలు చివరిసారి ఎస్ఐఆర్ చేపట్టిన అనంతరం ప్రచురించిన ఓటర్ల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. కాగా, బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఈసీ విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేయడంతోపాటు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొంది. అయితే సెప్టెంబర్ ఒకటి డెడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లను విచారించింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఫిర్యాదుల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని బీహార్ లీగల్ సర్వీస్ అథారిటీకి ఆదేశాలు ఇచ్చింది. సెప్టెంబర్ 30 తర్వాత కూడా అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీవరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం తెలిపింది. ఇదే విషయాన్ని కోర్టు పిటిషనర్ల వద్ద ప్రస్తావించింది.

## 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు శనివారం కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం అదానీ పవర్, డ్రక్ గ్రీన్ పవర్ కార్ప్ లిమిటెడ్ (బిల్ట్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) మోడల్‌లో వాంగ్చు నదిలో గరిష్ఠ స్థాయి జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాయి. ఈ మేరకు భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు జరిగాయని అదానీ కంపెనీ కీలక ప్రకటన చేసింది. వాంగ్చు ప్రాజెక్టులో విద్యుత్ ప్లాంట్, సంబంధిత మౌలిక సదుపాయాల ఏర్పాటుకు దాదాపు రూ.6,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ప్రాజెక్టు నివేదిక ఇప్పటికే



పూర్తవడంతో, 2026 ప్రథమార్థం నాటికి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. భూమి పూజ చేసిన ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. "వాంగ్చు జలవిద్యుత్ ప్రాజెక్ట్ భూటాన్ గరిష్ఠ శీతాకాల డిమాండ్‌ను చాలావరకు తీరుస్తుంది, ఆ సమయంలో జల విద్యుత్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. వేసవి నెలల్లో, ఇది భారతదేశానికి విద్యుత్‌ను ఎగుమతి చేస్తుంది" అని అదానీ పవర్ %ఱజుూ నాదీ% భ్యాలియా అన్నారు. భూటాన్‌లో 5,000 మెగావాట్ల జలవిద్యుత్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి అదానీ గ్రూప్, డీజీపీసీ మధ్య మే 2025లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం చేపట్టనున్న మొదటి జలవిద్యుత్ ప్రాజెక్ట్ ఇది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్, %ఱు-ఆ% మరిన్ని చర్చలు జరుపనున్నారు. అదానీ పవర్ భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు. %ఱు-ఆ% భూటాన్ ఏకైక ఉత్పాదక సంస్థ, ప్రస్తుత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో 2,500 %వీబో% కంటే కొంచెం ఎక్కువగా ఉంది. 2040 నాటికి 25,000 %వీబో% ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే భూటాన్ ఆకాంక్షలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. భూటాన్ రాయల్ గవర్నమెంట్, వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ %ఱు% ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ వాటాదారులు. భూటాన్ జల విద్యుత్ వనరులను అభివృద్ధి చేయడంలో ప్రధాన పాత్ర పోషించడానికి 2008లో స్థాపించబడిన ఇది ఇప్పటికే జల విద్యుత్తును దాటి సౌర వనరులను కూడా ఉపయోగించుకునే దిశగా విస్తరించింది.

# గంగమ్మ ఒడికి చేరిన గననాథులు

## ప్రశాంతంగా ముగిసింది గణేష్ నిమజ్జనం



**జన్నారం, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో నవరాత్రులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరాయి. అక్టోబర్ 27న కొలువుదీరిన గననాథులు నవరాత్రులు పూజలు అందుకొని శుక్రవారం రాత్రి గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. భక్తులు తొమ్మిది రోజులు తీరొక్క పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు కోలాటాలు, భక్తుల భజనల మధ్య గణేష్ నిమజ్జనం కొనసాగింది. సమీపంలోని చెరువులు, గోదావరిలో నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి ని అందరిని ఆకట్టుకుంది. నిమజ్జన ప్రదేశాల వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన్నారం ఎస్.ఐ గొల్లపెల్లి అనూష మరియు సిబ్బంది ఉదయం 5 గంటల వరకు బందోబస్తు నిర్వహించారు.

# ఎంపీ పీఎస్ పాత సాంగిడి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**ఆదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా బేల మండలం పాత సాంగిడి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా శనివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచింగ్ కాంపిటిషన్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్ అశోక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహా గురువు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆలోచనలు, బోధనలు ఉపాధ్యాయుల పాత్ర గురించి వివరించారు. ఈ వేడుకలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు బోధించడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్ అశోక్, ఉపాధ్యాయులు ఎన్.సంతోష్ పి.నారాయణ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత సాంగిడి ఎంపిపి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ఆదిలాబాద్ టౌన్ సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా బేల మండలం పాత సాంగిడి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచింగ్ కాంపిటేషన్‌లో ఉత్సాహంగా పాల్గొనితమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రధా నోపాధ్యాయులు ఎస్ అశోక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహా గురువు సర్వే పల్లి రాధాకృష్ణన్ ఆలోచనలు, బోధనలు ఉపాధ్యాయుల పాత్ర గురించి వివరించారు. ఈ వే డుకలో విద్యార్థులే ఉపాధ్యా యులుగా మారి విద్యార్థులకు బోధించడం చాలా గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యా యుడు ఎస్ అశోక్, ఉపాధ్యాయులు ఎన్.సంతోష్, పి.నారాయణ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ధూంధాం కళాకారునికి పరామర్శ



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి :** నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ధూంధాం కళాకారుడు దరువు భోజన్న తండ్రి టేకులపల్లి పెద్దన్న గత నెల 27 వ తేదిన అనారోగ్య కారణం వల్ల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బేడా బుడగ జంగం రాష్ట్ర 57 ఉప కులాల ఉపాధ్యక్షులు గంధం గంగాధర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబనికి అండగా ఉంటామని తెలిపారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ నిర్మల్ జిల్లా కాంసెస్సీ ఇంచార్జ్ కొనగారి రాజు, నిర్మల్ పట్టణ ఇన్చార్జి కత్తెరపాక శంకర్, దిలావర్పూర్ మండల్ ఇన్చార్జి నామత్కార్ లక్ష్మమాన్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన శోభయాత్ర ప్రారంభం



**నిర్మల్ టౌన్ సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి :** నిర్మల్ పట్టణంలో వినాయక నిమజ్జన శోభయాత్రను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. పట్టణంలోని బుదవార్ పేట్, గాంధీనగర్‌లో ఒకటి, రెండు, మూడు, నాల్గు నెంబర్‌ల వద్ద వినాయక నిమజ్జన శోభయాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిలా, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా దైద సరిత ఎంపిక





**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆదర్శ పాఠశాలల విభాగంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దైద సరిత ఎంపికైంది. 2003 డీఎస్సీలో ఎస్జీటీగా ఎంపికై 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలల విభాగంలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ విద్యాపరంగానే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా వారి అభివృద్ధి కోసం కృషి చేస్తు వారి అభ్యున్నతికి పాటుపడుతుంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న అధికారులు జిల్లాలోని ఐదు ఆదర్శ పాఠశాలలు మంచిర్యాల, కోటపల్లి, కాసిపేట దండేపల్లి, మందమర్రిల నుండి సరితను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని తన కష్టానికి గుర్తింపు లభించినట్లయిందన్నారు. అవార్డు సాధనలో తన భర్త గుల్బం శ్రీధర్ రామగుండం మైనార్టీ గురుకులంలో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్నారని, ఆయన సహకారం ఎంతో ఉందని ప్రతినిత్యం విధి నిర్వహణలో తనకు చేదోడు వాదోడుగా ఉంటూ ఎదుగుదలకు తోడ్పడుతున్నాడని అన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. అవార్డు సాధించిన ఆమెను పలువురు అభినందించారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అవోపా మంచిర్యాల ఆధ్వర్యంలో 25 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా అదనపు కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్ మంచిర్యాల టౌన్ అవోపా అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, కార్యదర్శి రావి రమేష్ కోశాధికారి దొడ్డ శ్రీనివాస్ నాయకులు పల్లెర్ల శ్రీహరి అవోపా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆనవాయితీ ప్రకారం విశ్వనాథ ఆలయంలో, లక్ష్మీనారాయణ మందిరంలో గణనాథులకు పూజలు పూజలు

- వినాయక నిమజ్జనం మహోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి • హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు
- ముందుగా సరస్వతి శిశు మందిర్ గణనాధునికి స్వాగతం పలికి శోభాయాత్రను ప్రారంభించిన హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు







**మంచిర్యాల, 6, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హిందూ బంధువులందరూ ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను ఇలాగే జరుపుకొని నవరాత్రుల తర్వాత జరిగే వినాయక నిమజ్జనం మహోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మంచిర్యాల పట్టణ హిందూ ఉత్సవ సమితి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం ప్రతి ఏడాది ఆనవాయితి ప్రకారము పట్టణం నడిబొడ్డున గల ముఖరం చౌరస్తా కూడలి వద్ద హిందూ ఉత్సవ సమితి వేదికను ఏర్పాటు చేసి అందరికీ ఘన స్వాగతం పలికారు. ఆనవాయితీ ప్రకారం విశ్వనాథ ఆలయంలో, అలాగే లక్ష్మీనారాయణ మందిరంలో గణనాథులకు పూజలు చేసి తదుపరి హిందూ ఉత్సవ సమితి వేదిక వద్ద సరస్వతి శిశు మందిర్ గణనాధునికి స్వాగతం పలికి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం గణేశ నిమజ్జనం అనంత పద్మనాభ చతుర్థి రోజున జరపడం ఆనవాయిది కావున నేడు గణేశ నిమజ్జనం మంచిర్యాల లో జరుపుకోవడానికి ఇందు ఉత్సవ సమితి నిర్ణయం తీసుకోవడం జరిగిందని గణేష్ మండపాల నిర్వాహకులు తమ ఆహ్వానాన్ని అందుకొని నిమజ్జన శోభాయాత్రలో పాల్గొంటున్నందుకు ధన్యవాదాలు అన్నారు. వేదిక వద్ద సరస్వతి శిశు మందిర్ గణనాధునికి స్వాగతం పలికి జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి మందిర్ విద్యార్థిని విద్యార్థులు, మహిళా ఆచార్యులు చేసిన కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతకు ముందు రాంనగర్, ఓవర్ బ్రిడ్జి దగ్గర ఉన్న ఈ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు ఆచార్య బృందం అక్కడ నవరాత్రులు జరిపిన వినాయకున్ని తీసుకొని బాజా భజంత్రీలతో పురవీధుల గుండా గణనాధునికి జై కొడుతూ ముఖ్య పురవీధుల గుండా హిందూ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడ హిందూ ఉత్సవ సమితి వారు జండా ఊపిరి ప్రారంభించిన అనంతరం గోదావరి నది వద్దకు వెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ పరివాహకులు బద్రి నారాయణ, జిల్లా మాజీ సంఘ పరివాహకులు రఘునాథ్ ఎర్రవెల్లి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, సమితి జిల్లా కార్యదర్శి దుస్సా భాస్కర్, నగర కార్యవాహ అధ్యక్షులు నరసయ్య, హిందూ సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు, చుంచు రాజ్ కిరణ్, కర్ణ కంటి రవీందర్, శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజని, హిందూ ఉత్సవ సమితి సభ్యులు ఆచార్యులు పాల్గొన్నారు.

# టర్మినేట్ అయిన 43 మంది జేఎంఈటీ ట్రైనీల జీవితాల్లో వెలుగులు

– పునర్నియామకానికి ఉత్తర్వులు జారీ – క్రమశిక్షణతో పనిచేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
– సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్



**మంచిర్యాల, 6, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** క్రమశిక్షణతో పనిచేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు (జేఎంఈటీ) సూచించారు. సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా సింగరేణి యాజ మాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు వారికి మరొక అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. గతంలో వీరంతా విధు లకు గైరాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించక పోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. అయితే వీరిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియూసి)కు మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా టర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలని, మరో అవకాశం రావడం అదృష్టమని, కష్టపడి పనిచేయండని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 24,జూలై,2025 నాటికి టర్మినేట్ అయిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీల (జేఎంఈటీ) వయసు 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండి , హైపర్ కమిటీలో దరఖాస్తు చేసుకొని మెడికల్ టెస్టులలో ఫిట్ అయినవారికి జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జే.ఎం.ఈ టి), %ఊ% టి అండ్ ఎస్ %ఇ%, గ్రేడ్–సిగా పునర్నియామక పత్రాలను త్వరలో అందజేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎస్.బలరామ్ తెలిపారు. తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్న వీరంతా క్రమశిక్షణతో పనిచేసి వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోటీ మార్కెట్ లో ఉద్యోగాలను సాధించడం అతి కష్టంగా ఉంటోందని, అలాంటి సమయంలో ఒకసారి తొలగింపునకు గురైనప్పటికీ మరో విలువైన అవకాశం ఇస్తున్న కంపెనీకి ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

# అమెరికా పత్తి దేశ రైతన్నలకు ఉరి

– అమెరికా పత్తి వద్దు ఆదిలాబా ద్ పత్తి ముద్దు – సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్
– ఆదిలాబాద్‌లో నిరసన, ర్యాలీ – అమెరికా పత్తి దగ్ధం




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఅమె రికా పత్తికి నిరసన వ్యక్తం చే స్తూ ఆదిలాబాద్ బస్టాండ్ ముందర అమెరికా పత్తి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సి పిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కు మార్ మాట్లాడుతూ అమెరికా నుండి జీరో టారీఫ్ తో పత్తి ది గుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసం హరించు కోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల దేశంలోని రైతాంగం ఆత్మ హ త్యలు చేసుకునే దుస్థితి వ స్తుందని అన్నారు. ఆదిలాబా ద్ ని ఆసియా ఖండంలోనే అ త్యంత నాణ్యమైన పత్తి అన్నా రు. అలాంటి రైతులు భవిష్య త్తులో పత్తిని గిట్టుబాటు ధర లకు అమ్ము కోలేక అప్పుల పా లై పత్తి పంటను పండించడ మే మానేస్తారని అన్నారు.

ఆదిలాబాద్ మార్కెట్ పత్తి పం టనే ప్రధాన ఆధారం రైతులు దివాలా తీస్తే అనివార్యంగా దీ ని యొక్క ప్రభావం అన్నిరం గాల మీద పడుతుందని అ న్నారు. తద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థికంగా దివాలా తీస్తుం దని పేర్కొన్నారు. కేంద్ర ప్రభు త్వం తెచ్చిన ఈ విధానాన్ని ప్ర జలందరూ, రైతులు వ్యతిరేకిం చాలని పిలుపునిచ్చారు. అం దుకోసం సిపిఎం పార్టీ నిర్వ హించే పోరాటాల్లో స్వచ్ఛందం గా పాల్గొనాలని పిలుపు ని చ్చారు. రైతుల పట్ల కేంద్ర ప్ర భుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీ సుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లే ష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నా యకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న ఆర్. మంజుల, ఆర్. సురేంద ర్, నెల్ల స్వామి ఆత్రం కిష్టన్న, నాయకులు కే.ఆశన్న, బొజ్జ గంగారం, పోచక్క తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ పాత్రికేయులను సన్మానించిన అంజనీ పుత్ర సంస్థ





**జైపూర్, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** అంజనిపుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జైపూర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు,మంచిర్యాల జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డులో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయ కుడిని జైపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గోదారి కరుణాకర్, ఉపాధ్యక్షులు కటుకూరి తిరుపతి.మోతే సాయిబాబా, రామగిరి రాము, సందర్శించగా వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు. ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

– బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి



**మంచిర్యాల, 6, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణం లోని విధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండలి నిర్వాహకులు గణేశ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి కోరారు. శనివారం మంచిర్యాల పట్టణం విశ్వనాథ ఆలయంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి దర్శించుకొని గణేశ్ నిమజ్జనం సందర్భంగా మహా గణపతి ఉద్వాసన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఘనాధిపతి గణపయ్య ఆశిస్సులు అందరికి ఉండాలని, ప్రతి ఒక్కరికి మంచి కలుగాలని అయన కోరారు .గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**మంచిర్యాల, 6, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రం రాంనగర్ లోని వినాయక నవరాత్రుల సందర్భంగా గణనాధుడి పూజా కార్యక్రమంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పాల్గొన్నారు. బజ్జ గణపయ్యకు పూజలు చేశారు. ప్రజలను అందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో విన్నాయక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# అతివేగం ఒకరి ప్రాణాలు బలిగొంది





**జన్నారం, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** వాహనాలు అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలన ప్రమాదాలు జరుగుతాయని పోలీస్ అధికారులు సూచించినప్పటికీ గాని మార్పు రావడం లేదు. ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా, అజాగ్రత్తగా నడపడం వలన ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామానికి చెందిన పూదూరు నరేష్(20) మరియు పూదూరు విష్ణువర్ధన్‌లు శుక్రవారం మండలంలోని బాదం పెల్లి గ్రామంలో ఉన్న తమ అక్క వాళ్ళ ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బాదం పెల్లి నుండి ధర్మారం వెళ్లే మార్గమధ్యంలో రాత్రి సుమారు 11:30 గంటల ప్రాంతంలో వాహనం నడుపుతున్న పూదూరి నరేష్ అతివేగంగా ,అజాగ్రత్తగా బండిని నడపడం వలన కంట్రోల్ కాక పక్కనే ఉన్న కాలువలో పడడంతో, ద్విచక్ర వాహనం నడుపుతున్న నరేష్‌కి తలపై గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందగా వెనక కూర్చున్న విష్ణువర్ధన్‌కు గాయాలవ్వడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, మృతుడి తండ్రి పూదూరు గంగన్న ఇచ్చిన ఫిర్యాదు వేరేగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపెల్లి అనూష తెలిపారు.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళతున్నాం..!

- గత పాలకులు రాష్ట్రం పై 8.19 లక్షల కోట్ల అప్పులు మిగిలిపోయారు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతున్నాం..!
- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదు
- పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగింది
- రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి










**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** గత పాలకులు 10 సంవత్సరాల్లో 8.19 లక్షల కోట్ల అప్పు భారం చేసి వెళ్లినప్పటికీ ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం పైన ఇన్ని అప్పులు ఉన్నా ప్రతి నెల చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండరు, రూ. 21 వేల కోట్లతో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణ మాఫీ, గత ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు 10 వేల చొప్పున రైతు భరోసా ఇస్తే ఈ ప్రభుత్వం 12 వేల చొప్పున ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని అంటే ఈ ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు పాత రేషన్ కార్డుల్లో పెళ్ళైన, పుట్టిన వారి పేర్లు కొత్తగా చేర్చడం జరిగిందన్నారు. గత పాలకులు పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని, కనీసం సంవత్సరానికి 2 లక్షల ఇల్లు కట్టిన ఐదు సంవత్సరాల్లో 10 లక్షల ఇళ్లు కట్టేవారని కానీ వారికి పేదల సంక్షేమం కంటే కమిషన్లే ముఖ్యమని కాళేశ్వరం కట్టారని దుయ్యబట్టారు. ప్రజాపాలనలో తొలి విడతగా రూ. 22,500 కోట్ల నిధులతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో కలెక్టర్ ఆదర్శ్ సురభి చాలా బాగా పనిచేస్తున్నారని అభినందించారు. బాగా పని చేసే అధికారులను అక్కున చేర్చుకుంటామని, దురుద్దేశ్యపూర్వకంగా పనిచేసే అధికారులను చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని రైతులకు భూ భారతి చట్టం ద్వారా తమ భూములకు భరోసా కల్పించామని తెలియజేశారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత పాలకుల ముందు ప్రభుత్వాలు నడిపిన పాలకులు 70 వేల కోట్ల రుణాలు చేస్తే గత పాలకులు 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి వందలో ఒకరిద్దరి మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయిన వారందరూ త్వరగా ఇళ్ళు కట్టుకోవాలని సూచించారు. అదే విధంగా పాల్గొన్న రాష్ట్ర పశు సంవర్ధక డైరీ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం స్వంత ఇల్లు లేదని బాధపడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామనీ చెప్పారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని ఇందుకోసం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.00 లక్షల చొప్పున రూ. 22,500 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదని, పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి స్వయంగా ఫోన్ చేసి మీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఆలస్యం అవుతుందని అడుగువున్నారని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజక వర్గంలో తూడి మేఘా రెడ్డిని గెలిపిస్తే వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా అని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం నియోజక అభివృద్ధి కొరకు ఇప్పటికే రూ. 1000 కోట్లు ఒకసారి మరోసారి 280 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. అభివృద్ధి పరంగా రాష్ట్రంలో పాలేరు నియోజకవర్గం తర్వాత అంతటి ప్రాధాన్యత వనపర్తి నియోజకవర్గానికి కల్పించాలని మంత్రిని కోరారు. ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు అదనంగా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 6,127 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 3565 ఇళ్లకు మార్క్ అవుట్ ఇవ్వగా నేటి వరకు 180 చెత్తు లెవెల్ పూర్తి అయ్యాయని, 150 ఇళ్లు రూఫ్ లెవెల్, 1220 బేస్మెంట్ లెవెల్ పూర్తి అయి మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. మంగంపల్లిలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు బట్టలు పెట్టగా స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి వ్యక్తిగతంగా లబ్ధిదారులకు బట్టలు పెట్టారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమంలో దుర్గంధ విలాయతాండం

- సమస్యల వలయానికి కేరాఫ్ సాంఘిక సంక్షేమ గురుకులం
- ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన డార్మెట్రిలో అన్ని సమస్యలే
- పట్టించుకోని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులని విమర్శలు
- ఉత్తీర్ణతలో వంద సాధిస్తున్న విద్యార్థులు












**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో దరిద్రపు రేఖకు దిగువన ఉన్న, తాడిత పీడిత వర్గాల విద్యార్థులు ఉత్తీర్ణత శాతం లో వంద కు వంద సాధిస్తున్న నేడు గురుకులాలు మౌలికసమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతూ.. విద్యార్థుల పట్ల శాపంగా మారాయి. ఇదిలా ఉండగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో ఐదో తరగతి నుండి ఇంటర్ వరకు కొనసాగుతున్న గురుకులంలో అన్ని సమస్యలే..? గత పది సంవత్సరాల క్రితం ఎస్సీ ఎస్సీ నిధుల కింద డార్మెటరీ కోసం ఐదు కోట్ల 80 లక్షల రూపాయలు పైచిలుకలు వేచించి నిర్మించిన.. పైన పటారం లోనాలటారం చందస్తంగా గురుకులంలో నేడు ఏడు మాసాల నుంచి. మెయింటెనెన్స్ బిల్లులు రాక మౌలిక వసతులైన బాత్రూం లకు డోర్లు లేక నీళ్ల నల్లాలు లేక ప్లంబింగ్ వసతులు లేక గురుకులంలో ఎక్కడపడితే అక్కడ..? అపరిశుభ్రత కొట్టుమిట్టాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శాపంగా మారిన.. సంబంధిత అధికారులు గానీ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. కాగా డార్మెటరీ లోని 60 స్నానపు గదులకు 60 మరుగుదొడ్లకు నల్లాల కలెక్షన్లు లేక డోర్స్ లేక అపరిశుభ్రంగా మారి.. దుర్భంధం వెదజల్లుతున్న నేపథ్యంలో..విద్యార్థులకు విష జ్వరాలు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. సంబంధిత సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు కానీ జిల్లా కలెక్టర్ అయ్యా స్పందించి చర్యలు చేపట్టాలి అనే విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**మౌలిక వసతులు లేక నరకం అనుభవిస్తున్నాం విద్యార్థులు**

అచ్చంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో కనీస మౌలిక వసతులైన బాత్రూంలో మరుగుదొడ్లలో డోర్స్ లేక నల్లాలు లేక సానిటరీ సిబ్బంది విభాగం లేక శుభ్రం చేయక దుర్గంధం వెదజల్లుతూ.. విష జ్వరాలు బారిన పడుతున్న నేపథ్యం లో కూడా ఉన్నత అధికారులు శుభ్రతపై పట్టించుకోక పోవడంతో రోజువారి దినచర్యలో భాగంగా నరకయాతన పడుతున్నామని విద్యార్థులు ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో వాపోయారు.

**తమ పిల్లల ఆరోగ్యానికి భరోసా ఏది**

తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో.. తమ పిల్లల భవిష్యత్తు అంధకారంలో కాకుండా ఉజ్వల భవిష్యత్తు ఉండాలని చదువుతో ఉన్నత శిఖరాలకు.అధిరోహించాలనినెపంతో.. తమ పిల్లలను ప్రభుత్వ గురుకులాలపై విశ్వసించి గురుకులాల్లో చదివిస్తే ఇక్కడ పరిస్థితి చాల దుర్భరమైన పరిస్థితి తమ పిల్లలు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కనీస మౌలిక వసతులు కరువైతే.. తమ పిల్లలు చదువుపై శ్రద్ధ ఎలా వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు..

**మెయింటెనెన్స్ బిల్లులు రాక సమస్యలు డి బాలస్వామి ఇంచార్జ్ ప్రిన్సిపాల్**

సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థులు స్నానపు గదులకు మురుగుదొడ్లకు డోర్లు లేక ప్లంబింగ్ సమస్యతో పాటు డార్మెటరీలో కిటికీలు లేక విద్యార్థులు బాధపడుతున్న మాట వాస్తవమేనని ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ప్రిన్సిపల్ బాలస్వామి పేర్కొన్నారు. త్వరలోనే మెయింటెనెన్స్ పనుల కు గాను 38 లక్షల రూపాయల తో టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రిన్సిపల్ డి బాలస్వామి వివరణలో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి వ్రతం





**మల్దకల్ సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి డివిజన్):** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు ఆదిమద్యాంతరహితుడు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వయంభుగా వెలసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి వ్రతం శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏటా శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. ఉదయం శ్రీ తిమ్మప్ప స్వామికి పంచామృత అభిషేకం అనంతరం శ్రీ అనంతపద్మనాభ స్వామి వ్రతం తోర పూజ,మంగళ హారతులు నిర్వహించారు.ఆలయ అర్చకులు మధుసూదన్ చారి,రమేష్,రవి, శేషదాశ వంశీయులు దిరేంద్ర దాస్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్వారీ అరవింద రావు,చంద్ర శేఖర్ రావు,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘనంగా స్వాగతం
## పలికిన సోమనాద్రి పోతురాజు వారి బృందం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 06:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిన తరుణంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తుండగా ఎర్రవల్లి చౌరస్తాలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి వారి బృందం ఘన స్వాగతం పలికారు.

## ముగిసిన అఖండ దీపారాధన..





**దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో శనివారం అఖండ దీపారాధన కార్యక్రమం ముగిసినది. శ్రావణమాసంలో ఆలయంలో 41వ పాటు అఖండ దీపారాధన ఏర్పాటు చేయడం జరిగింది. 41 రోజులు పూర్తికావడంతో ఉదయము అర్చకులు మంగళ వాయిద్యంతో ఊరేగింపుగా భజన కీర్తనలతో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అఖండ దీపారాధన కార్యక్రమాన్ని ముగించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, పాలక మండలి సభ్యులు భజన బృందం సభ్యులు అర్చకులు నాగరాజు నాగభూషణం ఆలయ సిబ్బంది వారు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది




**దేవరకద్ర,సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలోని బి.బి.కే. యం.డి.ఏ.వి. పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఎల్. కే. జీ. యూ.కే.జీ. ఫస్ట్. క్లాస్ విద్యార్థులు కలిసి ఉపాధ్యాయురాలయిన ఫర్వీన్ బేగం కు శాల్వా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే వారి లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఉపాధ్యాయులు కేవలం విద్యావేత్తలు మాత్రమే కాదు, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు మరియు ప్రేరణలు కూడా అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## సరితకు జన్మదిన
## శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు







**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 06:** జోగులంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత జన్మదినం సందర్భంగా సరిత క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్యకార,క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గద్వాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్,యువజన నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాలలు భావి భారత పౌరులను తీర్చిదిద్దే దేవాలయాలు

– జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల హెచ్ఎం విఠోబ



రాయపర్తి సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి : పాఠశాలలు భావి భారత పౌరులను తీర్చిదిద్దే దేవాలయాలు అని సమాజ నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం విఠోబా అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తూరు నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు విఠోభ మాట్లాడుతూ భారత పౌరులను తీర్చిదిద్దే ఆలయాలు పాఠశాలలు అని, సమాజ నిర్మాణం తరగతి గదులలోనే జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిపాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు పి.సింగరాచారి, వర్ధన్నపేట లయన్స్ క్లబ్ మెంబర్స్ మరియు ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూలి డబ్బులకు అధికారుల నిర్లక్ష్యం



చిట్యాల, (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 6 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు నేటి వరకు కూలీ డబ్బులు రాకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ ఈ సంవత్సరం మార్చి నుండి జూన్ వరకు ఉపాధి ఉపాధి కూలీలు ఎండను సైతం లెక్కచేయకుండా అర్ధాకలితో పస్తులు ఉంటూ ఉపాధి పనులు చేస్తే ప్రభుత్వం కూలి డబ్బులు మంజూరు చేయకపోవడం సరైంది కాదన్నారు. సంబంధిత మండల ఈజిఎస్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే కూలీలకు సకాలంలో డబ్బులు అందడం లేదని ఆరోపించారు. కూలీలు పస్తులు ఉండి పనులు చేస్తే కూలీ డబ్బులు రాకపోవడంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు రావలసిన కూలీ డబ్బులు మంజూరు చేసే వారి అకౌంట్లలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం





రాయపర్తి సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి : జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఉమా రాణికి శనివారం లహరి పబ్లిక్ పాఠశాలలో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన టి.ఉమారాణిని కరస్పాండెంట్ టి.రవిచందర్, విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోకరెస్పాండెంట్ టి.రవి చందర్ మాట్లాడుతూ మన మండలానికి ప్రైవేట్ పాఠశాలకు చెందిన టి. ఉమారాణి( లహరి పబ్లిక్ స్కూల్) రాయపర్తి మరియు బి.శంకర్(నేతాజీ పబ్లిక్ స్కూల్) కోలన్పల్లిలకు ఉత్తమ ఉపాధ్యాయుని/ ఉపాధ్యాయురాలుగా ఎంపికైనందుకు తమకు చాలా గర్వకారణం అన్నారు. తోటి ప్రైవేట్ యాజమాన్యాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సబితా, జ్యోతి, స్రవంతి, స్వర్ణలత, రవళి, శ్వేత, భాగ్యలక్ష్మి, అన్నపూర్ణ, స్వాతి, మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఘన సన్మానం

లయన్స్ క్లబ్ పీజెడ్ సి.మాందాటి సుదర్శన్ రెడ్డి



రాయపర్తి సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి : లయన్స్ క్లబ్ ఆఫ్ వరదన్నపేట ఆధ్వర్యంలో మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తూరు గ్రామంలోజెడ్.పి.హెచ్.ఎస్ మరియు ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులను మొత్తం 20 మందిని మరియు వారి సహకార ఉద్యోగులను శనివారం ఘనంగా సన్మానిం చడం జరిగినది.

ఈ కార్యక్రమానికి పిజెడ్ సి.మందాటి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బుద్ధ సునీల్ కుమార్ సెక్రెటరీ గారే నరసయ్య ట్రెజరర్ కంది ప్రభాకర్ క్లబ్ సభ్యులు పోగులకొండ వేణు పాల్గొనడం జరిగింది.



## మల్లారెడ్డిపల్లె గ్రామాన్ని పర్యటించిన ఎమ్మెల్యే నాగరాజు





హసన్ పర్తి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) : వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు శనివారం మల్లారెడ్డిపల్లె గ్రామానికి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మొదటగా పాత గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, గ్రామస్తులతో కలిసి కొత్త ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. ఆ స్థలంలోనే గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) భవనం నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.తరువాత అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న భోజనం, నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, మౌలిక సదుపాయాలపై అంగన్వాడి టీచర్తో చర్చించారు. అవసరమైన సౌకర్యాల కోసం తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారికి సరిపడా సన్నబియ్యం అందుతున్నదా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, అవకతవకలు లేకుండా ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు ఆధునిక సదుపాయాలతో కొత్త గ్రామపంచాయతీ భవనం త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనార్థం పాక్స్ భవనం నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యలపై గ్రామస్థులు తెలిపిన అంశాలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సబ్స్టేషన్లో ఫీడర్ ఛానళ్లను వేరు వేరు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామస్థుల అభిప్రాయాలు, అవసరాలను పరిగణనలోకి తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, మల్లారెడ్డిపల్లెను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపల్లె గ్రామాన్ని పర్యటించిన ఎమ్మెల్యే నాగరాజు

సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే





హసన్ పర్తి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) : హసన్ పర్తి మండలంలోని సిద్దాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు, విద్యార్థినీలతో ఎమ్మెల్యే మాట్లాడి, క్రమశిక్షణ, కష్టపడి చదవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి సూచనలు అందించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను పొందుతూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో అవసరమైన సదుపాయాల కోసం తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఇటీవల ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న టీచర్లను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులే సమాజానికి దారిదీపమని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.తరువాత దాతల సహకారంతో నిర్మించిన సెమినార్ హాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాలకు నూతన భవనం అవసరం ఉన్నందున త్వరలోనే నిధులు మంజూరు చేయించి భవనం నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి తో పాటు గ్రామస్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి





రాయపర్తి, సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అత్యధిక స్థానాలు గెలుచు కోవాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

శనివారం రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గణేష్ కుంట తండాజ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు, గ్రామ పార్టీ ఇంచార్జి సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల సుధాకర్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు ఐత రామ్ చందర్, చిన్నల రాజబాబు, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, జాటోత్ అనిల్, ప్రవీణ్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు ఛత్రు నాయక్ పార్టీ ముఖ్య నాయకులు మునవత్ రవి, వెంకటేష్, రవి, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

– రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ

– రూ.4.35 కోట్ల వ్యయంతో వరంగల్ (తూర్పు) లోని 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం.నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బని కుంట లోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు. భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళిక బద్ధంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకోరావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తూర్పు నియోజక వర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అందులో భాగంగా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులను త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, నవీకరణ, పునరుద్ధరణ చేయడతామని తెలిపారు. కాకతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పురావస్తు, పర్యాటక శాఖలకు సంబంధించిన దేవాలయాలను కూడా అభివృద్ధి చేయుటకుగాను ఆయా శాఖల నుండి అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పురావస్తు శాఖ వారి అనుమతి మంజూరైన తదుపరి ఆయా దేవాలయం అభివృద్ధి చేస్తామని, దేవదాయ శాఖకు సంబంధించిన అన్ని దేవాలయాలకు, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా తాను నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి శిరీష్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాల స్వీకరణ కోసం ముసాయిదా ప్రకటన

– మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవి



హసన్పర్తి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) : మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల నేపథ్యంలో మండల ప్రాదేశిక నియోజకవర్గానికి సంబంధించిన ముసాయిదా ఫోటో, ఓటర్ల జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించారు. ఈ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ కోసం అధికారిక ప్రకటన జారీ అయినట్లు ఎన్నికల శాఖ అధికారులు తెలిపారు. ఎన్నికల సంబంధిత మార్పులు, చేర్పులు, పొరపాట్లు ఉంటే ప్రజలు నిర్ణీత గడువులోపు అభ్యంతరాలు సమర్పించవచ్చని వారు పేర్కొన్నారు.

## ఎంపిటిసి/జెడ్పిటిసి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శన

అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ/ఎంపీడీవో కార్యాలయంలో తెలియజేయాలి– ఎంపీడీవో జి.కిషన్



రాయపర్తి, సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి : రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీలలో మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం ఎంపీటీసీ/జెడ్పిటిసి డ్రాఫ్ట్ ఓటర్ జాబితా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితాను ప్రదర్శించడం జరిగింది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో ఏమైనా ఆక్షేపణలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో కానీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఈ నెల 8వ తేదీ సోమవారం లోపు తెలియజేయాలని అట్టి వాటిని తిరిగి వెరిఫై చేసి ఒకవేళ తప్పులుంటే వాటిని సరిచేసి తిరిగి 10వ తేదీ ఫైనల్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ మరియు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 'రక్త దానం' మనిషి చేయగలిగే గొప్ప సేవా



ఆత్మకూరు, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) : మనిషి చేయగలిగే సేవలో రక్త దానం గొప్ప సేవ అని, మీ రక్తం మరొకరికి జీవనధారమని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం దామెర మండలం దుర్గంపేట శివారులోని ఎస్ఎస్ఆర్ హోటల్ నందు 'ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ, ఎం జి ఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్త సేకరణ చేశారు. ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ 12 వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా మరియు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని మెగా రక్త దాన శిబిరం తో పాటు శరత్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, ట్రస్ట్ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. 300 యూనిట్ల వరకు రక్తం సేకరించారు. సుమారు వెయ్యి మంది వరకు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ఎంతో మంది రక్తం దొరకక ఇబ్బంది పడుతున్నారని, ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. ఈ రోజు సేకరించిన రక్తం ఎన్నో ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగ పడుతుందన్నారు. రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్ తో పాటు ఇనుగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు లక్షల ప్రమాద భీమా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలకు సుమారు రెండు వేల మందికి భోజన వసతి ఏర్పాటు చేసారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఇనుగాల వెంకట్రాంరెడ్డి ని శాలువాలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## హలవతు నేతిని ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అదినేత శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఏకే తండా గ్రామంనకు చెందిన హలవతు నేతి అనారోగ్యంతో వరంగల్ సంకీర్తన ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారిని పరామర్శించి, ఫౌండేషన్'ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయంను హాస్పిటల్ లో వారికి అందించిన ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ మునవత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు

### అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

### కన్నులపండువుగా గడియాగౌరారం గణేష్ శోభయాత్ర

చింతపల్లి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి)

చింతపల్లి మండలంలోని వినాయక మండపాల దగ్గర భక్తులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.గణేష నిమజ్జన ఉత్సవాలు అశేషభక్తజన సందోహం మధ్య శనివారం అర్ధరాత్రి వరకు సాగింది.అంతకుముందు





గడియాగౌరారం గ్రామంలోని బజరంగ్దల్ యూత్ అసోసియేషన్ అధ్యర్యంలో శనివారం మధ్యాహ్నం వ్యాపారవేత్త వరికుప్పల మమత వెంకట్రాములు వివిఆర్ పౌండషన్ ద్వారా మహా అన్నదాన, ప్రసాద కార్యమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి భారీఎత్తున భక్తజనం పాల్గొని అన్నదాత సుఖీభవ అని ఆశీర్వధించారు.అనంతరం గంగమ్మ వడికి పార్వతి పుత్రుడు భక్తజనం మధ్య కొలహాలంగా శోభయాత్ర మొదలైంది.నిమజ్జన ఊరేగింపు అంగరంగ వైభవంగ కొనసాగింది. భక్తజనం మధ్య భజనలు,భక్తిపాటలు కోలాటలు డప్పు మేళలతో యువతి యువకులు రంగులు చల్లుకుంటూ అత్యంత శోభయమానంగా వేడుకలు కొనసాగాయి.ఈ కార్యక్రమంలో ఎస్సై రామ్మూర్తి,ఉజ్జిని విద్యాసాగర్ రావు,మాజీ ఎంపీటీసీ జక్కుల వెంకటయ్య,తంగేళ్ల శ్రీనివాసులు,ఆదిరాల కృష్ణయ్య,ఉజ్జిని అంజల్ రావు,ఎస్కే జానీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం: తడకమళ్ళ రవికుమార్

తుంగతుర్తి, సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత నెల రోజులుగా రాష్ట్రంలో రైతులకు యూరియా దొరకక పి ఎస్ సి ఎస్ కేంద్రాల వద్ద చెప్పులను క్యూ లైన్లో పెట్టి పడికాపులు కాసే పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు ఎలాంటి యూరియా కొరత లేకుండా యూరియా సరఫరా చేసిందని అప్పుడు కేంద్రంలో ఉన్నది కూడా బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు లేని కొరత ఇప్పుడు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శమని ఆరోపించారు. రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయే పరిస్థితి దాపురించిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో స్పందించి రైతులకు సరిపడే యూరియా అందుబాటులోకి తేవాలని నిబంధన లేకుండా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి మండలం,సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజు



విధులను నిర్వర్తించి అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రతిమ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, రాబోవు కాలంలో పిల్లలు ఉపాధ్యాయులు చెప్పింది మంచిగా విని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. స్వపరిపాలన దినోత్సవం లో భాగంగా జిల్లా కలెక్టర్గా దుర్గాప్రసాద్ ,డీఈఓ గా వినోద్ కుమార్, ఎంఈఓ గా శ్రీ వర్షిని, కరస్పాండెంట్ గా చైత్రిక్, డైరెక్టర్ గా పెండెం అక్షిత,ప్రిన్సిపల్ గా శ్రీనిధి బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కీసర అరుంధతి విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసన్న, ఉపాధ్యాయులు లావణ్య, రామ లీల, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష స్వీటీ రెడ్డి, నవనీత ,కవిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా పండ్ల పంపిణీ

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి ) :

మండల పరిధిలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బీమ్ పాక సైదులు అర్చన పెళ్లిరోజు సందర్భంగా మండలంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షర ప్రతినిధి చెరుకుపల్లి శాంతి కుమార్, ప్రజా జ్యోతి దినపత్రిక విలేఖరి గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, ఆశ్రమ వ్యవస్థాపకులు నూతన గంటి కృష్ణ కవిత, గంధం ఎల్లయ్య, సైదులు, కోటి, వాజ్పేయి తదితరులు పాల్గొన్నారు.

# ఫలించనున్న అన్నేపర్తి జ్ఞాన సుందర్ ప్రయత్నం

### సీఎం, మంత్రి, చీఫ్ ఇంజనీర్లకు రాసిన లేఖకు స్పందించిన అధికారులు

### తుంగతుర్తి ప్రధాన రహదారికి కలగనున్న మోక్షం

### ముఖ్యమంత్రి, మంత్రి, చీఫ్ ఇంజనీర్లకు కృతజ్ఞతలు తెలిపిన జ్ఞాన సుందర్

### జ్ఞాన సుందర్ ను అభినందించిన వాహనదారులు, ప్రజలు

తుంగతుర్తి, సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి):

తుంగతుర్తి మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఎదురుగా, మరియు బస్టాండ్ ఎదురుగా ఉన్న రహదారి గుంతలే...గుంతలు... వర్షం వచ్చిందంటే ఆ రూట్ లో వెళ్లే వాహనదారులకు నరకం. ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఎన్నో. ఇన్ని జరుగుతున్న ప్రభుత్వాలు మారుతున్న.. నాయకులు మారుతున్న ఆ రోడ్డును బాగు చేయాలనే ఆలోచన ఎవ్వరికి రాలేదనే అపవాదు మూటగట్టుకున్నట్లు పలువురు గుస గుస లాడుతున్నారు. వీటన్నిటిని చూసిన టిపీసీసీ అధికార ప్రతినిధి,తుంగతుర్తి బార్



అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పర్తి జ్ఞాన సుందర్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చీఫ్ ఇంజనీర్లకు లేఖ ద్వారా విన్నవించారు. అట్టి లేకపోయే స్పందించిన సంబంధిత ఈ ఎన్ సి డిపార్ట్మెంట్ అధికారులు సూర్యాపేట జిల్లా ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో శనివారం మండల కేంద్రంలోని గుంతల మయంగా మారిన రోడ్డును పరిశీలించారు. ఈ మేరకు అధికారులు మాట్లాడుతూ... రోడ్డు పరిస్థితులను ఉన్నత అధికారులకు నివేదికను సమర్పించి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం జ్ఞాన సుందర్ మాట్లాడుతూ.... నియోజకవర్గ కేంద్రంలో ప్రధాన రహదారి అధ్వానంగా తయారైందని, దీంతో స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు రోడ్డుపై ప్రయాణించాలంటేనే భయపడుతున్నారని ప్రయాణికులకు గాయాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. 2024 లో ఈ మెయిన్ రోడ్డు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు చేసినప్పటికీ కూడా ముందుకు రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

**4 రోజుల్లో స్పందించకపోతే సీఎం దృష్టికి తీసుకెళ్తాం:**

తుంగతుర్తి పట్టణంలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో కోర్టుకు హాజరు కావాల్సిన ఓ వ్యక్తి ఇటీవల రోడ్డుపై పడి గాయాల పాలయ్యాడు. అట్టి గాయాలతో కోర్టుకు హాజరవడంతో జడ్జి ఆరా తీయగా ఈ విషయాన్ని తెలిపారు. తుంగతుర్తి రోడ్లపై స్పందించాలని జడ్జి కూడా ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. ఈ విషయంపై బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పందించి సీఎం రేవంత్ రెడ్డికి, ఆర్ అండ్ బీ మంత్రికి, ఆర్ అండ్ బీ సీఈకి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి విన్నవించామన్నారు. వారు వెంటనే స్పందించారని, అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో




శనివారం వచ్చి త్వరితగతిన పనులు ప్రారంభిస్తామని తెలియజేసినట్లు తెలిపారు. నాలుగు రోజుల్లో స్పందించకపోతే మళ్లీ సీఎం, మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని దీనిపై ఎంతవరకైనా వెళ్లి పోరాడుతామని అన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశామని గుర్తు చేశారు. తాను రాసిన లేఖకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి, చీఫ్ ఇంజనీర్లకు జ్ఞాన సుందర్ కృతజ్ఞతలు తెలిపారు.నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న జ్ఞాన సుందర్ ను ప్రజలు వాహనదారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.డి సీతారామయ్య, డీఈ పద్మావతి, ఏఈ యుగంధర్, కాంట్రాక్టర్ రామ్మోహన్ రావు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సెక్రటరీ రవికుమార్, మొగల్ గాని వంశీ, నాగరాజు, తెలంగాణ సామాజిక న్యాయవేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సురేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కొండ రాజు, కాంగ్రెస్ నాయకులు అజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

భువనగిరి,సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి)




మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని ఈనెల 7 ఆదివారం,రోజున రాత్రి 8 గంటలకు ఈద్ మిలాద్ ఉన్ నబీ బహిరంగ సభ కార్యక్రమం.అదేవిధంగా 8న సోమవారం




రోజున ఉదయం 9 గంటలకు మిలాద్ ఉన్ నబి ర్యాలీ,నిర్వహించడం జరుగుతుందని జలీల్ పుర మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్,చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆదివారం రోజున రాత్రి 8 గంటలకు జలీల్ పుర మస్జీద్ ఆవరణలో మిలాద్, ఉన్ నబి బహిరంగ సభ కార్యక్రమం లో మత పెద్దల ధార్మిక ప్రసంగాలు ఉంటాయని అదేవిధంగా సోమవారం రోజున,ఉదయం 9 గంటలకు స్థానిక జలీల్ పుర మజీద్ నుండి మిలాద్-ఉన్న నబి ర్యాలీ ప్రారంభ మవుతుందని వారు తెలిపారు.ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని వారు తెలిపారు . ఈ యొక్క కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాము అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. మిలాద్ ఉన్ నబి సభా కార్యక్రమం మరియు ర్యాలీలో భువనగిరి పట్టణ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి. ఎంపీడీవో

తుర్కపల్లి మండలం, సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి)

జడ్పిటిసి ,ఎంపిటిసి ఎలక్షన్ 2025 సంవత్సరానికి సంబంధించి తుర్కపల్లి మండలంలోని 10 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకై డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను,



ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితాను విడుదల చేసినట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 55 పోలింగ్ స్టేషన్లో 27,977 ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 13846,మహిళలు 14,131 మంది ఉన్నారని అన్నారు. తుర్కపల్లి మండలంలోని 33 గ్రామపంచాయతీలో కూడా ఓటర్ లిస్టు పోలింగ్ స్టేషన్ ల జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. ఓటర్ జాబితా, ముసాయిదా పోలింగ్ స్టేషన్ల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వ తేదీ వరకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు,సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ ఆపరేటర్స్ ఎండి ఇమ్రాన్ ఎం లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్న మజీద్ బాబా

భువనగిరి,సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి):





భువనగిరి పట్టణంలోని క్రిస్టల్ టౌన్షిప్ ఆవరణలో వినాయక భక్త భజన,మండలి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించినటువంటి, గణనాధుని యొక్క నవరాత్రులు ముగించుకొని,నిమజ్జన శోభాయాత్రలో భాగంగా క్రిస్టల్ టౌన్షిప్ బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా,భక్త భజన మండలి వారు నిర్వహించిన వేలంపాటలో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి గణనాధుని యొక్క లడ్డును వేలంలో కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఏ మజీద్ బాబా,మాట్లాడుతూ కులాలకు మతాలకతీతంగా భువనగిరి,పట్టణంలో ఎక్కడా లేనటువంటి విధంగా క్రిస్టల్ టౌన్షిప్ వెంచర్లో అందరూ ఐకమత్యంతో,గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ వినాయక భక్త భజన మండలిని,ఏర్పాటు చేసుకుని నవరాత్రులు గణనాథుని యొక్క పూజలను చాలా ఘనంగా నిర్వహించడం భక్తి శ్రద్ధలతో ఇలాంటి కార్య క్రమాలు స్నేహభావాన్ని పెంపొందించే విధంగా కులాలతో,మతాలతో ఈ రాష్ట్రంలో గాని దేశంలో గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలిసిమెలిసి ఉండేటట్టు ఈ యొక్క వెంచర్లో పూజలు అందుకున్నటువంటి గణనాధుని యొక్క భక్త భజన మండలి స్ఫూర్తిగా ఉండాలని ఇదే స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగే విధంగా ఆ భగవం తుడు ఆశీర్వదించాలని ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా జీవించే విధంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):

గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ కు హాజరై మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, ఎలాంటి సిఫారసులకు, పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు. గ్రామ పలనాధికారులుగా ఉత్తర్వులు అందుకున్న వారు సోమవారం నాటికి నూటికి నూరు శాతం విధుల్లో చేరాలని కోరారు. అభ్యర్థులందరి సమక్షంలోనే



ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్ఛికాల మేరకు పోస్టింగులు కేటాయించడం జరుగుతున్నదని, అందువల్ల గ్రామ పాలన అధికారులు వారి ఐచ్ఛికం మేరకు తీసుకున్న పోస్టులలో చేరి శ్రద్ధ వహించి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి రెవిన్యూ శాఖపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత గ్రామ పాలన అధికారులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్న మజీద్ బాబా

భువనగిరి,సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణంలోని క్రిస్టల్ టౌన్షిప్ ఆవరణలో వినాయక భక్త భజన,మండలి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించినటువంటి, గణనాధుని యొక్క నవరాత్రులు ముగించుకొని,నిమజ్జన శోభాయాత్రలో భాగంగా క్రిస్టల్ టౌన్షిప్ బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా,భక్త భజన మండలి వారు నిర్వహించిన వేలంపాటలో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి గణనాధుని యొక్క లడ్డును వేలంలో కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఏ మజీద్ బాబా,మాట్లాడుతూ కులాలకు మతాలకతీతంగా భువనగిరి,పట్టణంలో ఎక్కడా లేనటువంటి విధంగా క్రిస్టల్ టౌన్షిప్ వెంచర్లో అందరూ ఐకమత్యంతో,గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ వినాయక భక్త భజన మండలిని,ఏర్పాటు చేసుకుని



నవరాత్రులు గణనాథుని యొక్క పూజలను చాలా ఘనంగా నిర్వహించడం భక్తి శ్రద్ధలతో ఇలాంటి కార్య క్రమాలు స్నేహభావాన్ని పెంపొందించే విధంగా కులాలతో,మతాలతో ఈ రాష్ట్రంలో గాని దేశంలో గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలిసిమెలిసి ఉండేటట్టు ఈ యొక్క వెంచర్లో పూజలు అందుకున్నటువంటి గణనాధుని యొక్క భక్త భజన మండలి స్ఫూర్తిగా ఉండాలని ఇదే స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగే విధంగా ఆ భగవం తుడు ఆశీర్వదించాలని ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా జీవించే విధంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు కుర్దుల్ పేట్ గ్రామస్తుల అప్పన్న హస్తం



**సిరికొండ: సెప్టెంబర్, 6 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ వరద బాధితులకు కుర్దుల్ పేట్ గ్రామస్తులు అండగా నిలిచారు. గత నెలలో ఇండ్లలోకి వరదొచ్చిన సంగతి పాఠకులకు తెలిసినదే తినడానికి ఆహారం, కట్టుకోవడానికి బట్టలు కూడా లేని నిశ్చయ స్థితిలో ఉన్న వారిని, నష్టపోయిన 8 కుటుంబాలకు కుర్దుల్ పేట్ గ్రామస్తులు 8 కుటుంబాలకు, ఒక్కొక్క కుటుంబానికి 3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. దుస్తులు ఆహారం కూడా లేని తమకు కుర్దుల్ పెట్ గ్రామస్తులు చేసిన సహాయం ఎంతో గొప్పదని బాధితులు వారిని కొనియాడారు. కార్యక్రమంలో ఇరు గ్రామస్తులు పాల్గొన్నారు.

### పెద్ద వాల్గోట్ వరద బాధితులకు

## సిరికొండ కృషి సంఘం సహాయం



**సిరికొండ :సెప్టెంబర్, 6 (ప్రజా జ్యోతి)** పెద్ద వాల్గోట్ వరద బాధితులకు సిరికొండ ప్రోసీ సంఘం తమ వంతు సహాయం అందించారు. సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ వరద బాధితులకు సిరికొండ కృషి సంగం నుండి రెండు క్వింటాళ్ల బియ్యం 25 కిలోల పప్పును 8 కుటుంబాల బాధితులకు తమవంతుగా సహాయం అందించారు. బాధితులు సిరికొండ కృషి సంఘం కు కృతజ్ఞతలు తెలిపారు. మీరు చేసిన సహాయానికి రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఏపిఎం సువర్ణ, సీసీలు సత్యానంద్, నర్సయ్య, రాజేందర్, రాకేష్ ,లత, సునీత, కృషి సంఘం అధ్యక్షురాలు, పెద్ద వాల్గోట్ గ్రామ సంఘం అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ గంగా దాస్, తదితరులున్నారు.

## గణపతి లడ్డు లక్కీడ్రాలో రావుట్ల అభిషేక్ సొంతం



**సిరికొండ: సెప్టెంబర్, 6 (ప్రజా జ్యోతి)** గణపతి లడ్డు లక్కీ డ్రాలో రావుట్ల అభిషేక్ సొంతం. సిరికొండ మండల కేంద్రంలో పెద్ద హనుమాన్ టెంపుల్ గణపతి నిమజ్జనం సందర్భంగా. 11 రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడికి శనివారం ప్రత్యేకమైన పూజలు నిర్వహించి ఆఖరి రోజు నిమజ్జనానికి కదిలించారు. కమిటీ సభ్యులు నిర్వహించిన గణపతి లడ్డూ లక్కీ డ్రా లో రావుట్ల అభిషేక్ గెలుపొందడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. దండాల నాగరాజ్ పంతులు లడ్డును లక్కీ డ్రాలో పొందిన అభిషేక్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు లడ్డు విజేత కుటుంబ సభ్యులు దండాల నాగరాజ్ పంతులు, చెరుకుపల్లి లక్ష్మణ్, కనగందుల కస్ప రాజన్న, ఆవదూత గంగాధర్, కనగందుల లక్ష్మీనారాయణ, రావుట్ల గంగాధర్, రావుట్ల అభిషేక్ సతీమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులే

– విశ్రాంత ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు



**ఎల్లారెడ్డి సెప్టెంబర్-6 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల బంగారు భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులే అని విశ్రాంత ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం రాత్రి ఎల్లారెడ్డి పట్టణంలోనీ టీచర్స్ కాలనీ గణేష్ మండపం వద్ద ఉపాధ్యాయ దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ....ఉపాధ్యాయ దినోత్సవాన్ని కాలని వాసులు గణేష్ మండలి నిర్వాహకులు కలిసి నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తరగతి గదిలో నిర్మించేది విద్యను బోధించే గురువు అని అన్నారు. నేటి సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత చాలా పెరిగింది. దాన్ని సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు, తెలియజేసేలా విద్యాబోధన అందించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు విద్యార్థి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా కృషిచేయాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులను బావి భరత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులతో పాటు తల్లి తండ్రులపై ఉందన్నారు. ప్రస్తుతం మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యాబోధన ఉండాలన్నారు. స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న పాత విధానాలే అమలు పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం ముగ్గురు విద్యార్థులు చదువుతోపాటు అన్ని అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అన్నారు. అనంతరం కాలనీలో ఉన్న విశ్రాంత ఉపాధ్యాయులు రామకిష్టా గౌడ్, గోయల్, రాచప్ప తో పాటు 35 మంది ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు , గణేశ్ మండలి తరపున శాలువ కప్పి బహుమతి ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ గణేష్ మండలి నిర్వాహకులు నునుగొండ శ్రీనివాస్, విజయ్ కుమార్, కర్ణం అరవింద్ గౌడ్, రాజశేఖర్, సుగుణాకర్, జాక్సనీ శ్రీనివాస్, సురేష్ గౌడ్, చింతల సుధాకర్, ఆంజనేయులు, సైకిల్ సంగయ్య, సాయిలు, వసెందర్, విశ్వనాథం, మహిళలు, కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం






**ఎల్లారెడ్డి సెప్టెంబర్ - 6(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన అయ్యవారు మురళి స్కూల్ అసిస్టెంట్ గా గండిమాసాని పేట్ గ్రామంలో గల పాఠశాలలో విధులు నిర్వహిస్తు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో రోటరీ క్లబ్ కామారెడ్డి ఆధ్వర్యంలో సన్మానించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణి గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు గండి మాసానిపేట్ విద్యార్థినీ విద్యార్థులు,తన చిన్ననాటి మిత్రులు ఆయనతోపాటు విద్యను అభ్యసించిన స్నేహితులు కామారెడ్డి జిల్లా టీచర్స్ ఉద్యోగ సంఘం ఎల్లారెడ్డి రిటైర్డ్ టీచర్స్ అయ్యవారు మురళిని అభినందించారు. అయ్యవారు మురళి రచనలు విద్యార్థులకు విద్యకు సహకరించే విధంగా ప్రజలను చైతన్యవంతం పరిచే విధంగా ఆయన రచనలు ఉంటాయని, తన చిన్ననాటి నుండి రచనలు చేస్తూ తెలుగు పండితుగా పనిచేస్తూ తన చిన్ననాటి మిత్రులందరికీ కూడా మురళి టీచర్ ఆయన జీవితంలో మరెన్నో మంచి రచనలు చేయాలని విద్యార్థులకు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజులు సహా ఉపాధ్యాయులు వెంకటరమణ,శివ లింగం, సాయిలు,ఆనంద్,సుభాష్, రాధిక, కామారెడ్డిలో రోటరీ క్లబ్ మెంబర్స్ జైపాల్ రెడ్డి, వైశంకర్, సుబ్బని కృష్ణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?

– ప్రమాదకరంగా గుంతతో పొంచి ఉన్న ప్రమాదం – చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు – అధికారుల అలసత్వం – వాహనదారులకు ప్రాణ సంకటం



**సదాశివనగర్ సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి)** ప్రమాదం జరిగితేనే అధికారులు స్పందిస్తారా..? గుంతతో ప్రమాదం పొంచి ఉందని తెలిసిన అధికారులు పట్టించుకోరా.. చూసి చూడనట్టు వ్యవరిస్తున్నారని అని వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి కల్వర్టు వద్ద ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు రోడ్డుపై నుంచి పారిన వరద ఉధృతికి కొట్టుకపోయి భారీ గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రోడ్డు పక్కన గుంత ఏర్పడి ప్రమాదంగా మారి వారం రోజులైనా అధికారులకు తెలిసిన అటువైపు కన్నెత్తి చూడలేదని అని స్థానికులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం వాహనదారులకు ప్రాణ సంకట%శీ%గా మారిందని అంటున్నారు. ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు జంకుతున్నారు. ఇంత ప్రమాదకరంగా ఉన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోయారు. జాతీయ రహదారి దగ్గిరోడు నుండి నిత్యం వందలాది వాహనదారులు యాచారం, మంచిప్ప, నిజామాబాద్, బూర్గుల్, గాంధారి, బాన్సువాడ వివిధ గ్రామాలకు పనుల నిమిత్తం వెళుతుంటారు. నిత్యం రద్దీగా ఉండే దారిలో కల్వర్టు పక్కన గుంత ప్రమాదకరంగా ఉండడంతో ఏమాత్రం ఏమర పాటుగా ఉన్న ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. రాత్రి వేళల్లో ఎదురెదురుగా వాహనాలు వస్తే గుంత కనిపించగా గుంతలో పడే ప్రమాదం ఉంది. ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు పక్కన ఏర్పడిన గుంతను పూడ్చి మరమ్మతులు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

## ఉత్తమ విద్యార్థులుగా తీర్చదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకం

– ఏఐబిఎస్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్ – మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్





**సదాశివనగర్ సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండాలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్,అజయ్ లను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్ ముఖ్యఅతిథి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తయారు చేసేది గురువులేనని అన్నారు.అలాంటి గురువుల సేవలను గుర్తించి,గౌరవించాలనే ఉద్దేశ్యంతో మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. కేవలం చిన్నపిల్లలు మాత్రమే వారి గురువులని గుర్తుంచుకోవడం కాదు. ప్రముఖులు,రాజకీయ వేత్తలు,సెలబ్రిటీలు సైతం వారి గురువులని గుర్తుంచుకుని మరి ఆ నాటి జ్ఞాపకాలని నెమరువేసుకుంటారని అన్నారు. ఎంత పెద్ద కొడుకైనా తల్లికి చిన్నపిల్లాడిలానే అనిపించినట్టు తాను ఎంత ఎత్తు ఎదిగినా సరే గురువు గారి చేత మరోసారి బెత్తం దెబ్బలు తినాలని చాలామంది ఆరాటపడతారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ పాపిరెడ్డి,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు శంకర్ నాయక్, కామారెడ్డి టౌన్ ఏఐపీ జనరల్ సెక్రటరీ రమేష్, మండల సలహాదారుడు ప్రేమ్ కుమార్,మాజీ ఎంపీటీసీ సర్దార్ నాయక్, గంగారాంనాయక్, చంద్రునాయక్, సరిచంద్, సురేందర్, బలిరామ్, రాము, అంగన్వాడీ టీచర్లు జ్యోతి,కవిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అధిక వర్షాల వలన జరిగిన నష్టానికి క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

– 12వ తేదీల్లోగా రిపోర్టు అందజేయాలి – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 6. (ప్రజాజ్యోతి)** శనివారం జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, అగ్రికల్చర్, హౌసింగ్, పంచాయతీ, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యుత్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరదల నియంత్రణకు శాశ్వత పరిష్కారాలను చూపాలని ఆదేశించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వరదలు సంభవిస్తే నష్టం తీవ్రత తగ్గించేలా ప్రణాళిక బద్దంగా పనులు చేపట్టాలని ఆదేశించారన్నారు. శాశ్వత పరిష్కారం కోసం లోతట్టు ప్రాంతాలు, ఈమధ్య అధిక వర్షాలతో దెబ్బతిన్న పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీలో, ఆవాసాలలో వరద తీవ్రత రావడానికి కారణం గుర్తించి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. సీఎం ఆదేశించిన విధంగా జిల్లాలో వరదలతో దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించేందుకు వెంటనే చేయవలసిన పనులకు మరియు శాశ్వత పనులకు మరొకసారి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. డివిజన్ స్థాయిలలో సబ్ కలెక్టర్/ ఆర్డిఓ ల నేతృత్వంలో కమిటీని పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, మండల స్థాయి అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిటీ వేస్తున్నామని ఆ కమిటీ అయా డివిజన్లలో పర్యటించి అధిక వర్షాల వలన దెబ్బతిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రహదారులు, పంట చేలు, గృహాలు, వరద బాధిత గ్రామాలు, కాలనీలను సందర్శించి అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ముంపుకు గురవ్వడానికి మరియు ఆయా వనరులు దెబ్బతినడానికి గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో అధిక వర్షాలు వచ్చిన తీవ్ర నష్టం సంభవించకుండా శాస్త్రీయంగా సలహాలు సూచనలు అందించాలని అన్నారు. అదనంగా కల్వర్టులు, చెక్ డ్యామ్ లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కామారెడ్డి పట్టణం మరియు రాజంపేట మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువ ఉందని అదేవిధంగా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా స్టడీ చేయాలని అన్నారు. ఆక్రమణలను స్వాధీనం చేసుకోవడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయి ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి , ఏసీ ఎల్బి, సీఈ ఇరిగేషన్ మరియు డివిజన్ స్థాయిలో లాగానే జిల్లా స్థాయిలో కూడా సంబంధిత అధికారులు కమిటీలు ఉంటారని ఏసి రెవెన్యూ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. బాధితులకు వివిధ ఎన్జీవోలు అందించే రిలీఫ్ మెటీరియల్ ఎక్కువ నష్టం వాటిని ప్రాంతాల్లో సరిగా అందేలా చూడాలని అన్నారు. ఇసుక మేటల వలన దెబ్బతిన్న పంటల వివరాలను డిఆర్డిఓ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారులు సేకరించి గ్రామ సభలో చర్చించి అందించాలని, జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్న దాదాపు 1600 ఇండ్లను పరిశీలించి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కోసం ప్రపోజల్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ

## పైపులను పరిశీలించిన ఎస్సీ రాజేందర్



**సిరికొండ: సెప్టెంబర్, 6( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండూరు బ్రిడ్జి, ఇందల్వాయి మండలం వెంగల్పాడు వద్ద వరదకు కొట్టుకుపోయిన మిషన్ భగీరథ పైపులను పరిశీలించిన ఎస్సీ రాజేందర్. ఆయన మాట్లాడుతూ పైపులైన్ పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నాము వరద తగ్గిన తర్వాత పనులు చేపడతాం యధావిధిగా నీళ్లు వస్తాయని అన్నారు. ఆయన వెంట ఈ ఈ నరేష్ బాబు, డిఈ అరుణ్ కుమార్, ఎఈ శివ, ఐ హెచ్ పి జనరల్ మేనేజర్ రాజేష్ కులసేష్ట, మండల ఇన్చార్జ్ చారి, తదితరులు ఉన్నారు.

### గణేష్ నిమజ్జనం సందర్భంగా విద్యుత్ సరఫరా నిలిపివేత

**రాజంపేట సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి నిమజ్జనం పూర్తయ్యే వరకు కరెంటు ఉండదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తాగునీరు, ఫోన్ ఛార్జింగ్, అలాగే ఇతర అవసరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని విద్యుత్ శాఖ సూచించింది. గణేష్ నిమజ్జనం సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుని చేతుల్లోనే

– అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉత్తమ పౌరులను తయారు చేయాలి

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 6. (ప్రజాజ్యోతి)** రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్‌లో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు, ఆశయాలతో పంపించడం జరుగుతుందని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు, ఆశయాలతో పంపించడం జరుగుతుందని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మందికి నేషనల్ బిల్డర్స్ అవార్డును అందజేయడం జరిగింది.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు రోటరీ క్లబ్ కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్ష వెంకటరమణ, ప్రాజెక్టు చైర్మన్ శ్రీశైలం, రొటేరియన్స్ నాగభూషణం, డాక్టర్ గిరెడ్డి రవీందర్ రెడ్డి, సుధాకర్, సంతోష్, ధనుంజయ్, కాశీనాథం లు పాల్గొనడం జరిగింది.

## గణనాథునికి ఘనంగా వీడ్కోలు

**సదాశివనగర్ సెప్టెంబర్6 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో గణేశునికి ఘనంగా వీడ్కోలు పలికారు. గణపతి బొప్పా మోరియా.. జై గణేశా బోలో గణేష్ మహరాజ్ కీ జై.. అంటూ భక్తులు ఆనందోత్సవాల మధ్య గణేష్ నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. తొమ్మిది రోజులపాటు పూజలను అందుకున్న ఘననాథులు గంగమ్మ ఒడికి చేరారు. ఉదయం మండపాల వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వినాయకులను ప్రత్యేక వాహనాల్లో ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించారు. యువకులు బ్యాండ్ మేళాలు, కోలాటాల మధ్య నృత్యాలు చేస్తూ నినాదాలతో హోరెత్తించారు. గణపయ్య వెళ్లి మళ్ళీ రావయ్య బై బై గణేశా అంటూ చెరువులలో నిమజ్జనం చేశారు



## గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ శాఖ సూచనలు



సిద్ధిపేట , సెప్టెంబర్ 6, (ప్రజాజ్యోతి ) సిద్దిపేట జిల్లాలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజల భద్రత, సజావుగా రవాణా సౌకర్యం కోసం ట్రాఫిక్ శాఖ ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేసింది. సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ మాట్లాడుతూ, సంప్రదాయ పద్ధతిలో జరగబోయే ఈ ఉత్సవంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రతీ ఒక్కరూ కచ్చితంగా శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. నిమజ్జనం కోసం ట్రాక్టర్లు లేదా ఇతర వాహనాలను నడిపే డ్రైవర్లు మద్యం సేవించకూడదని , డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. వాహనాలు సాంకేతికంగా బాగున్నాయో లేదో ముందుగా తనిఖీ చేసుకోవాలని సూచించారు .ఊరేగింపులు ప్రధాన రహదారులపై ఎక్కువసేపు ఆగకూడదని , డాన్సులు, శబ్దం కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 హెల్ప్‌లైన్ నంబర్‌కు సంప్రదించాలన్నారు . గణేష్ నిమజ్జనాన్ని సురక్షితంగా, శాంతియుతంగా, పర్యావరణ అనుకూలంగా నిర్వహించేందుకు ప్రజల సహకారం అవసరమని సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు పిలుపునిచ్చారు.

## గణేష్ నిమజ్జనం బందోబస్తు పర్యవేక్షణ



సిద్ధిపేట , సెప్టెంబర్ 6, (ప్రజాజ్యోతి ) : సిద్దిపేటలో వినాయక నిమజ్జనం శోభాయాత్ర సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్ శనివారం లాల్ కమాన్, ఓల్డ్ బస్టాండ్, విక్టరీ చౌరస్తా, ముస్తాబాద్ ఎక్స్ రోడ్ ప్రాంతాలను సందర్శించారు. అనంతరం నిమజ్జన ప్రదేశం అయిన కోమటి చెరువులో ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కార్యక్రమం కొనసాగాలని అధికారులు ఆకాంక్షించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగిన సమీక్ష సమావేశంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, బందోబస్తులో ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ బందోబస్తు కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రూరల్ సీఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐలో పీఎం అప్రెంటిస్ షిప్ మేళా

సిద్ధిపేట రూరల్ , సెప్టెంబర్ 6, (ప్రజాజ్యోతి) : ఐ.టి.ఐ పాస్ ఐన విద్యార్థులకు ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహించబడునని సిద్దిపేట ఐ.టి.ఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ %చీ%. రామానుజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 వ తేదీన ఉదయం పది గంటల నుండి సిద్ధిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామములో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ లో జరిగే ఈ మేళా కు హాజరు కావాలన్నారు. ఈ జాతీయ అప్రెంటిస్ షిప్ మేళాకు వివిధ పరిశ్రమల ప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. అర్హులైన అభ్యర్థులు, తనవెంట సంబంధిత ఐటిఐ విద్యా అర్హత ,ధృవీకరణ పత్రాలను ఒరిజినల్ , జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. అభ్యర్థులు వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిజిస్ట్రేషన్ కాపీని తీసుకొని మేళాకు హాజరు కావాలని సూచించారు. మేళాకు సంబందించిన వివరాల కొరకు ఆఫీస్ సూపరిండెంట్ %+%. శ్రీనివాస్ 944047381 సంప్రదించాలని తెలిపారు.

### గణపతి నవరాత్రోత్సవాల్లో

## మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



సిద్ధిపేట , సెప్టెంబర్ 6, (ప్రజాజ్యోతి) : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో జరుగుతున్న నవరాత్రోత్సవాలలో తెలంగాణ ఈగల్ సోల్జర్ నవీన్ కుమార్ మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. గంజాయి, గుట్కా, గుట్కా మిశ్రిత పదార్థాలు, మత్తు మాత్రలు వంటి డ్రగ్స్ వినియోగం ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందన్నారు. మత్తు పదార్థాల వాడకం నేరానికి దారితీస్తుందని. పట్టుబడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఉత్సవ కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్, బాలకిషన్, యాదగిరి, అశోక్, రవి , నాగరాజు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### భూంపల్లి ఎంపీపీఎస్

## పాఠశాలలో లీగల్ సర్వీస్ అవేర్‌నెస్ కార్యక్రమం



మిరుదొడ్డి, సెప్టెంబర్ 06, ( ప్రజా జ్యోతి ) : సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ సాయి రమ్యదేవి ఆదేశాల మేరకు అక్బర్ పేట భూ%శీ%పల్లి మండల పరిధిలోని భూ%శీ%పల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ స్కూల్ లో లీగల్ సర్వీస్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాబ్లె విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, పలు అంశాలపై వివరణ ఇచ్చారు. అక్రమవివాహాలు, డొమెస్టిక్ వైలెన్స్, విద్యా హక్కులు, బాల కార్మికత్వం, మహిళా హక్కులు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రభుత్వం అందించే ఉచిత న్యాయసేవల గురించి కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై ప్రశ్నలు అడిగి న్యాయమూర్తి సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా అధికారులు న్యాయ అవగాహనతో సమాజం ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో %ూ్రూూ, జీవీఖీజ%, బార్ అసోసియేషన్ సభ్యులు,దుబ్బాక సి. ఐ శ్రీనివాస్ , స్కూల్ టీచర్లు, విద్యార్థులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి హరీష్‌రావు

జగదేవపూర్ సెప్టెంబర్ 06 ప్రజా జ్యోతి జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్,గజ్వేల్ నియోజకవర్గం బి అర్ ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు , శనివారం జగదేవపూర్ మండలం పరిధిలోని దౌలాపూర్ లోని ప్రతాప్ రెడ్డి స్వగృహానికి చేరుకొని వజ్రమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , మాజీ %ంఎ ర్% కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి మాజీ వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గుండ రంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా యువజన నాయకులు ఆలేటి సంతోష్ రెడ్డి చిలుకూరి మధుసూదన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కొన్నె జెయమ్మలు ఉన్నారు.

## రాయపోల్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ జన్మదిన వేడుకలు




రాయపోల్ సెప్టెంబర్ 06 ప్రజా జ్యోతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. పేదల పెన్నిధి నిత్యం ప్రజల మధ్యలో ఉండే నాయకుడు మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ లో ఉమ్మడి మండల బి.ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూరు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగారాయపోల్ మండలబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది మంజూర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు. బ్రెడ్లను పంపిణీ చేశారు. సందర్భంగా మంజూరు మాట్లాడుతూ.. గత 35 సంవత్సరాల నుంచి దుబ్బాక నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ పదవి ఉన్న లేకున్నా ఆపద సంపదలో పార్టీలకు పతీతంగా అందరిని కలుపుకొని పోయి పేదలకు సేవ చేస్తున్న ఘనత మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ కే దక్కుతుందన్నారు. అప్పటి దొమ్మాట నియోజకవర్గం. ఇప్పటి దుబ్బాక నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో షారుఖ్ హుస్సేన్ కు ప్రజలతో మంచి సంబంధాలు ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి పండుగలకు కుల మతాలకు అతీతంగా ఇదో ఒక రకంగా సేవ చేస్తూ ప్రజల హృదయాలను గెలుచుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో గణపతి. మల్లేశం. మహేష్. సుధాకర్. సన్నీ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులకు కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులను ఉపసంహరించుకోవాలి

### – డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న శంకర్



రాయపోల్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి ం అర్థిక సంవత్సరంలో 60 శాతం పని దినాలు పూర్తయ్యాయనే సాకుతో కూలీలకు పనులు కల్పించకుండా చట్టానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులను వేంటనే ఉపసంహరించుకొని కూలీలకు పనులు లు కల్పించి పని హక్కులను కాపాడాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. నరేగ సంఘర్షణ మోర్చా అధ్వర్యంలో ఉపాధి హామి పథకం అమలు పై డిల్లీ లోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్ లో మూడు రోజుల పాటు జరగనున్న జాతీయ సదస్సు లో శంకర్ పాల్గొని తెలంగాణ లో ఉపాధి హామి పథకం అమలు పై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామి చట్టం ప్రకారం కూలీలు పని ఎప్పుడూ అడిగిన పని చూపించాలన్నారు. కాని చట్టానికి విరుద్ధంగా 60 శాతం పని దినాలు ఆరు నెలల కాలంలో పూర్తయ్యానే పేరుతో పనులు కల్పించడం లేదన్నారు. మే 20 నుండి కూలీలు చేసిన పనులకు పది వారాల పాటు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలను చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి చట్టాన్ని ఉల్లంఘన లకు పాల్పడుతుందన్నారు. ఉపాధి హామి చట్టం ప్రకారం చెసిన పనికి 15 రోజులలో వేతనాలు చెల్లించనందున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూలీల హక్కులను హరిస్తుంటె రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించకుండా పనుల జాతర పేరుతో ప్రచార్భాటం చెస్తుందన్నారు. పరిపాలన ఖర్చులకు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న ఆరు శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్ళి స్తుండటంతో ఉపాధి హామి ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామి పథకానికి నిధులను తగ్గిస్తు ఉపాధి హామి పథకాన్ని నిర్వీర్యం చెస్తు ఉపాధి హామి పథకాన్ని ఎత్తి వేయడానికి కుట్ర చెస్తుందన్నారు. ఉపాధి హామి పథకం పరిరక్షణకు దేశ వ్యాప్తంగా ఉద్యమం చెపట్టాలని జాతీయ సదస్సు నిర్ణయించిదని శంకర్ తెలిపారు.

# సమాజ నిర్దేశకులు జర్నలిస్టులు

### – ఘనంగా జర్నలిస్ట్ డే – వాసవి క్లబ్ వైస్ గవర్నర్ డా మాంకాల నవీన్




సిద్దిపేట, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) వ్యవస్థలో లోపాలను, సమాజంలో జరుగుతున్న తప్పు ఒప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపే గొప్ప బాధ్యత జర్నలిస్టులదేనని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ డా. మాంకాల నవీన్ అన్నారు. వాసవి వారోత్సవాల భాగంగా శనివారం స్థానిక వైశ్య భవన్‌లో 11 మంది పాత్రికేయులను జర్నలిస్టు దినోత్సవాన్ని సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ అధ్యక్షుల ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ డా. మాంకాల నవీన్ మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజ నిర్దేశకులన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ గంప కృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా నిలుస్తున్న జర్నలిస్టులు ప్రజా సంక్షేమం కోసం ముందుండి పనిచేస్తారని, వారిని గౌరవించడం తమ అదృష్టమని తెలిపారు. వాసవి వనితా క్లబ్ నాయకురాలు మాంకాల నాగరాణి మాట్లాడుతూ, క్లబ్ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, క్లబ్ మనుగడకు తోడ్పడుతున్న జర్నలిస్టుల కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ నేతి వేణు, రీజియన్ సెక్రటరీ తొడుపునూరి కృష్ణవేణి, జోన్ చైర్మన్లు చకిలం రవి, అర్వపల్లి హరి, సిద్దిపేట వాసవి క్లబ్ అధ్యక్షులు మురంశెట్టి కుమార్, ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి సత్యనారాయణ, వనితా క్లబ్ అధ్యక్షురాలు చిగుళ్ళపల్లి మంజుల, కోశాధికారులు బెజుగామ రమేశ్, చిగుళ్ళపల్లి ధనలక్ష్మి, నాయకులు పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

### – తాజామాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్






తూప్రాన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 06 చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కి తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు శంకర్ ను సన్మానించారు. ఇందులో భాగంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తామని,మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిదని, అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నామన్నారు. చందాయిపేట పీఎం శ్రీ లో 20 మంది ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని, ఈరోజు సన్మానం పొందిన ఉపాధ్యాయుల మీద ఇంకా గురితరమైన బాధ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం శ్రీ కిషన్,విట్టల్ రెడ్డి, నర్సింలు, అజిత, సిద్ధరాములు,శంకర్, వీణ, సలీం, రాములు, గిరిధర్, దామోదర్, సౌజన్య, యాదగిరి, శ్రీనివాస్, బంగారయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

### ఎంఎస్ స్కూల్, డైరెక్టర్ స్కూల్‌లో

## జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### - సోహైల్ ఖాన్ ప్రసంగం





జహీరాబాద్, సెప్టెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ ) ఎంఎస్ క్రియేటివ్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపు కుంటారు. జహీరాబాద్ ఎంఎస్ క్రియేటివ్ స్కూల్‌లో కూడా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఎర్ర తివాచీతో ఉపాధ్యాయులను స్వాగ తించారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. తరువాత, ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఒక వేడుక జరిగింది. వేడుకలో, ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు చల్లి సత్కరించారు. పాఠశాల విద్య డైరెక్టర్ ఎంఎస్ క్రియేటివ్ స్కూల్ సోహైల్ ఖాన్ మాట్లాడుతూ బోధన గౌరవనీయమైన వృత్తి అని అన్నారు. మరియు ఇది అన్ని వృత్తుల మాతృ వృత్తి. విద్యార్థులు విద్యను పొందేందుకు, దేశ వ్యాప్తంగా వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పేరుకు కీర్తి తీసుకురావడానికి కృషి చేయాలి. ఉపాధ్యాయుల పట్ల గౌరవం మాత్రమే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును నిర్ధారించే ఏకైక మార్గం. ఆయన ఉపాధ్యాయుల స్వభావాన్ని ప్రశంసించారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరయ్యారు.

### తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల

## ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

### – రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు



జహీరాబాద్, సెప్టెంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్ 8వ తేదీ సోమవారం నాడు మధ్యనం 2 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. కావున ఈ సమావేశమునకు తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో జరుగును. కావున తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరే ప్రజా సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు కార్మిక నాయకులు వ్యవసాయ కార్మిక నాయకులు స్వచ్ఛందంగా రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని సమావేశాన్ని దిగ్విజయం చేయగలరు. సమావేశంలోని ముఖ్యంశాలు ఎప్పటికప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్యం చేయడం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశానికి సంబంధించిన వర్తకులు కార్మికులు మన రాష్ట్రానికి వలస వచ్చి మన యొక్క వర్తకు లను మన కార్మికులను మరియు వ్యవసాయ కార్మికులను వ్యాపార రంగంలో శ్రామిక రంగంలో కృంగదీస్తున్నారు. దీని మూలంగా తెలంగాణ రాష్ట్రంలోని వర్తకులు కార్మికులు వ్యవసాయదారులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. ఈ విషయాల పైన ప్రత్యేకమైన చర్చా ఉంటుంది అదేవిధంగా ఇంకా కొంత మంది ఉత్తరభారతీయులు రాష్ట్రం లోపల అనేక రకాల మోసాలకు పాల్పడుతూ.. ప్రజలను మోసం చేస్తున్నారు. ఉదాహరణకు నకిలీ వస్తువుల విక్రయం కల్తీ తినుబండ రాళ్ల తయారీ చేస్తూ మోసపూరితమైన స్కీమ్ లతో వ్యాపారం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య ప్రజలకు అనేక రకాలుగా అనారోగ్యాలకు గురి చేయడమే కాకుండా వారికి నకిలీ వ్యక్తులు విక్రయించి వారి ధనాన్ని కూడా దోచుకెళుతున్నారు. అనేక సందర్భాలలో రకరకాల మోసపూరిత వ్యాపారాలు నిర్వహించి తెలంగాణ సామాన్య ప్రజానీకానికి పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. ఇట్టి విషయాల మీద ప్రత్యేకమైన చర్చ అదే విధంగా భవిష్యత్ కార్యాచరణ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం అనేక రకాల ప్రజా సంఘాలు వారికి తోచిన విధంగా తమకు తామే వాళ్లకు ప్రజా సంఘాన్ని నామకరణం చేసుకొని ముందుకెళుతున్న సంగతి తెలిసినదే అయిన ప్పటికిని ఏది ఏమైనా ప్రతి సంఘం యొక్క లక్ష్యం తెలంగాణ ప్రజల రక్షణ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కాబట్టి ఎవరు ఏ రకంగా ముందుకు వెళ్లిన అందరం కూడా మాసానికి ఒకసారి రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా ఏకమై ముందుకు కదలాలని కార్య చరణలో భాగంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఇటి సమావేశానికి అందరూ కూడా సమయపాలన పాటించి స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేయగలరని కోరుకుంటు న్నాము. ఈ కార్యక్రమంలో వడ్డెర యువజన సంఘం నాయకులు పల్లపు శేఖర్ మాల మహానాడు డివిజన్ సెక్రెటరీ ధనరాజ్ జాగో తెలంగాణ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ ప్యార్ల దశరథ్ మాదినం శివ జాగో తెలంగాణ విద్యార్థి నాయకులు కార్తీక్ రామ్ చరణ్ బాలకృష్ణ రవి కిషోర్ విష్ణు పాల్గొన్నారు.

## విగ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి :** విగ్నేశ్వ రుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే బుయ్యానిమనో హర్‌రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో శనివారం రోజు శివాజీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలోఎమ్మెల్యే మాట్లాడుతూ విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతాసుఖ సంతోషాలతో పాడిపంటలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని అన్నారు, యువత మంచి మార్గంతో భక్తితో చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచిచదువులు చదువుకోవాలని మండల ప్రజలుసుఖ సంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని కోరుకుంటున్నామని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు వండించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు మిథున్, మల్లేష్, మోహన్, గ్రామనాయకులు సంగిశెట్టి సతీష్ సార్, విష్ణు, రాజు, వినోద్, నరేందర్, ఉమేష్, శ్రీకాంత్ గౌలి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, డీసీసీ వైస్ చైర్మన్ రవి గౌడ్,తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, వెంకటేష్ మహారాజ్, వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, మైల్వార్ మాజీ సర్పంచ్ కాళీద్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా పెద్ద చెరువు వద్ద అన్నదాన కార్యక్రమం

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** మన్సూరాబాద్



డివిజన్ పెద్ద చెరువులో గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నిమజ్జన మహోత్సవ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు, కాలనీవాసులు విచ్చేశారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కొప్పుల మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కార్యక్రమం అనేది ఏకత్వానికి ప్రతీక,సామూహిక శక్తి,ఐక్యతకు ప్రతీక. ప్రతి సంవత్సరం వేలాదిగా భక్తులు విచ్చేసే ఈ మహోత్సవం ప్రాంతీయ ప్రజల అంకితభావం, విశ్వాసానికి నిదర్శనం.ఆనందంగా పాల్గొనడం ప్రాంతీయ ప్రజల విశ్వాసానికి ఉదాహరణ. భక్తులందరికీ అన్నప్రసాదం వడ్డించడం ద్వారా అందరితో కలసి పండుగ స్ఫూర్తిని పంచుకోవడం ఎంతో ఆనందదాయకం. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించే ప్రయత్నం చేస్తాం అని పేర్కొన్నారు.పెద్ద చెరువులో ప్రతి సంవత్సరం జరిగే వినాయక నిమజ్జన మహోత్సవం. గత 4 సంవత్సరాలుగా ఇది నిరంతరంగా జరుగుతున్న ఒక పెద్ద సామూహిక కార్యక్రమం అని అన్నారు.పెద్ద చెరువు ప్రాంగణంలో నిమర్జనం మహోత్సవం సందర్భంగా ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు భక్తి గీతాలతో నిమజ్జనానికి విచ్చేసి భక్తుల కోసం ఏర్పాటు చేశారు. గణేష్ నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామేశ్వర్, శేఖర్, కాశప్ప, యూత్ శేఖర్, సంతోష్ కుమార్, రాజేశ్వర్ రెడ్డి, కవిత రెడ్డి,శ్రీధర్ గౌడ్,సాయిరాం గౌడ్,జయతేజ మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు వేలాది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ బీసీ కాలనీలో రూ,90 వేలు పలికిన లడ్డు..!

- లడ్డూను కైవసం చేసుకున్న కోడ్ సిక్స్ సభ్యులు
- అంగరంగ వైభవంగా కొనసాగిన నిమజ్జన శోభాయాత్ర.
- చిందులు వేసిన యువకులు, చిన్నారులు.



**నందిగామ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** వినాయక చవితి వేడుకలకు కొలువుదీరి భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణనాథుడికి నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ బీసీ కాలనీ వాసులు బై బై చెప్పారు.వెళ్ళిరావయ్య గజాముఖ గణపయ్య అంటూ వీడ్కోలు పలుకుతూ భక్తుల కేరింతల నడుమ గణనాథుని గంగమ్మ ఒడికి చేర్చారు. రంగాపూర్ గ్రామపంచాయతీ లోని యువ తేజ యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జ గాణపయ్యకు తొమ్మిది రోజులపాటు భక్తి శ్రేద్ధలతో పూజలు చేసి శుక్రవారం రాత్రి నిమ్మజనం చేశారు.ముందుగా లంబోధరుడికి అతి ఇష్టమైన లడ్డు ను వేలం వెయ్యగా కోడ్ సిక్స్ సభ్యులు రూ,90 వేలకు వేలంలో మిరియాల విజయ్ కుమార్ లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాథుని శోభాయాత్ర భక్తుల కోలాహలలు కేరింతల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అడుగడుగునా బాణ సంచా పేలుస్తూ గణేశుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. మేళవాయిద్యాల నడుమ యువకులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన నినాదాలు కాలనీలో మార్మోగాయి. వినాయక నిమజ్జనం ఊరేగింపులు దేవత మూర్తుల వేషాలంకరణలో ఉన్నవారు చేసిన నృత్యాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా నిమజ్జనంలో ఇరువైపున విద్యుత్ దీపాల అలంకరణలతో కొనసాగిన నిమజ్జనం వేడుకలు కాలనీవాసులతోపాటు మండల ప్రజలను ఆకట్టుకున్నాయి. నిమజ్జనం కు హాజరైన నాయకులను యువ తేజ యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో కోడ్ సిక్స్ సభ్యులు తిరుమణి శ్రీకాంత్, కార్తీక్, యూత్ సభ్యులు కావలి శరత్, కావలి పవన్, అఖిల్, సాయి గణేష్, జాకరం మనీష్, శివకుమార్, జంగయ్య, సాలయ్య, సిద్దయ్య, యువకులు పార్టీలకు అతీతంగా నాయకులు, యువకులు, కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నిమజ్జనాన్ని కన్నుల పండుగ జరిపారు.

## మహిళలు నైపుణ్యాన్ని పెంచుకుని ఆర్థికంగా ఎదగాలి

రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్, 06 (ప్రజాజ్యోతి):** మహిళలు తమకు నచ్చిన రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సీ మహిళకు ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత నిమిత్తం వివిధ రంగాల్లో మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో 35 మంది మహిళలకు 90 రోజుల పాటు కుట్టు మిషన్ లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్‌లు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలు తమ కుటుంబాలకు ఆర్థిక తోడ్పడుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. కుట్టు మిషన్ లో నైపుణ్య శిక్షణ పొందిన మహిళల ఆర్థిక అభివృద్ధికి వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తీసుకోవాలని స్పీకర్ సూచించారు. చదువుతోపాటు మహిళల్లో ఉపాధి కల్పనకు గాను ఉచిత నైపుణ్య శిక్షణలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంత యువతను కూడా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా మరిన్ని ఉచిత శిక్షణ కేంద్రాలను నిర్వహించేందుకు తల వంతు సహకారం అందిస్తానని స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, టెక్నికల్ ట్రైనింగ్ ఇంచార్జ్ ప్రసన్న లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- 96 మంది పేదలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు - నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు - ఎమ్మెల్యే బీఎంఆర్







**తాండూర్ సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 119 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.39 లక్షల,79 వేల రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమస్యలు ఆయన మాట్లాడుతూ ఆడపడుచుల వివాహానికి అందిస్తున్న సహాయం 96 మంది లబ్ధిదారులకు గాను రూ. 96లక్షల,11వేల,136 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు.అలాగే రూ 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకంతో పాటు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలు సుమారు 119 మంది లబ్ధిదారులకు రూ.39లక్షల,79 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైల్వార్ గ్రామంలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి





**బషీరాబాద్ సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో వినాయక నిమర్జనం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గణపయ్య పూజకు ప్రత్యేకంగా ఆహ్వానించిన గ్రామ పెద్దలు యువజన సంఘ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు ఏ పూజ చేసిన ముందుగా గణపయ్యకు పూజలు చేయడం జరుగుతుంది. విగ్నేశ్వరుని ఆశీస్సులు తెలంగాణ రాష్ట్రం, తాండూర్ నియోజకవర్గం ప్రజలపై ఆయురారోగ్యాలతో పాడిపంటల తో సుఖసంతోషలతో,యువతకు మంచి ఉద్యోగులు వచ్చేటట్లు చూడాలని వినాయక మహారాజును కోరుకుంటున్నానని అన్నారు. యువత ఇన్ని రోజులు విగ్నేశ్వరునికి మంచి పూజలు చేశారు కాబట్టి విగ్నేశ్వరుడువారికి మంచి ఆశీర్వాదం ఇవ్వాలని అన్నారు. కమిటి సభ్యులు ఘనంగా ఎమ్మెల్యే కు శాలువా పూలమాలతో సన్మానించారు. కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, మైల్వార్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల బేస్మిట్ పూర్తయిన వాటిని సందర్శించి వీటికి బిల్లులు అయినయా లేదని గ్రామ సెక్రెటరీని అడిగి తెలుసుకోవడం ఏవైతే బేస్మెంట్ అయినా వాటికి వెంటనే బిల్లులు వచ్చేటట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి, సతీష్ కుమార్ సార్, శ్రీహరి, నగేష్ మాజీ సర్పంచ్ కాళీ ద్, వికారాబాద్ ఏసి సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, రాము నాయక్, శ్రీకాంత్ గౌలి, విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్‌రావ్, కాశప్ప, శ్యామ్, కమిటీ నిర్వాహక సభ్యులు యువకులు గ్రామ పెద్దలు, బషీరాబాద్ ఎస్ఐ,నుమన్ అలీ పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## దేశప్రజలకు దీపావళి కానుకగా జీఎస్‌టి సంస్కరణలు

కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హాఫీజ్ పేట్ డివిజన్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న జీఎస్టీ సంస్కరణలకు కృతజ్ఞతగా, హాఫీజ్ పేట్ డివిజన్, మదీనా గూడ విలేజ్ చౌరస్తాలో, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో, ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది,హాఫీజ్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ...నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు,వ్యవసాయ ఉత్పత్తుల పైన పన్ను 18%, 12% నుంచి, 5%,జీవిత,ఆరోగ్య బీమా ప్రీమియంపై0% మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింది కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు,ప్రపంచ దేశాల్లో నిత్యావసర వస్తువులు గగనాన్ని అంటుతున్నా పన్ను భారంతో తమ ప్రజల వెన్ను విరుస్తున్నా భారతదేశ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశం తో జీఎస్టీ ని తగ్గించినందుకు ,అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న నరేంద్ర మోదీ కి,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి,హాఫీజ్ పేట్ డివిజన్ ప్రజలు మరియు బిజెపి తరఫున కృతజ్ఞతలు తెలుపుతూన్నము అని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్,బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు,బీజేపీ నాయకులు శ్రీనివాస్,నరసింహ యాదవ్,కుమార్ యాదవ్,మహిళా నాయకురాలు పావని,బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి,రామ్ రెడ్డి,మహేష్ గౌడ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న ఏఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు రేవంత్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక, అధ్యక్షుడు రేవంత్ ముదిరాజ్ సెప్టెంబర్ 5న జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ పాఠశాలల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యా యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు సమాజ నిర్మాణానికి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో అపారమైనవి అని పేర్కొన్నారు. రెవంత్ రాజ్ భారతదేశ మాజీ



రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకార్థంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.ఆయన ఒక గొప్ప విద్యావేత్త, ఆదర్శ ఉపాధ్యాయుడు, దేశానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని చెప్పారు. ఉపాధ్యాయుల కృషి పట్ల గౌరవం చూపించాలనే ఆలోచనతోనే రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.విద్య ద్వారా మాత్రమే సమాజంలో సమానత్వం, పురోగతి సాధ్యమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైపుణ్యం, జ్ఞానం, విలువలను నాటడం ద్వారా దేశ అభివృద్ధికి మార్గదర్శకులు అవుతారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సోదరులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

- ముదిరాజ్ భవన నిర్మాణానికి 1 ఎకరా స్థలం కేటాయింపు..





**పరిగి, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** ఎన్నికల సమయంలో ముదిరాజ్ సోదరులకు ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చిన ప్రకారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిగి మండలం రంగాపూర్ వద్ద 1 ఎకరా స్థలాన్ని ముదిరాజ్ భవన నిర్మాణానికి కేటాయించారు. ఎమ్మెల్యే టిఆర్ఆర్ చొరవతో కలెక్టర్ ప్రొసీడింగ్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గ ముదిరాజ్ సోదరులు ఎమ్మెల్యే టిఆర్ఆర్ని కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ సోదరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముదిరాజ్ సంఘం అభివృద్ధికి నిరంతరం తోడ్పటునందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో హనుమంతు ముదిరాజ్, రిటైర్డ్ సిఐ రామస్వామి, డాక్టర్ జగన్మోహన్, రామకృష్ణ ధనేశ్వర్, కుల్కచెర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజనేయులు, గోవర్ధన్, బిచ్చన్న, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

- ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మహనీయుడు
- లైన్స్ క్లబ్ తాండూర్ అధ్యక్షుడు శరణు బసప్ప





**తాండూర్ సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి :** భారత ఉపరాష్ట్ర పతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి వేడుకలు శనివారం రోజు తాండూర్ మండలం జిన్గుర్తి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసప్ప ఆధ్వర్యంలో స్థానిక ప్రధానో ఉపాధ్యాయుడు నాగప్ప తో పాటు ఉపాధ్యాయ బృందాన్ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. భారత దేశ అత్యున్నతమైన పదవిలో ఉంటూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన టువంటి మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని చెప్పారు. ఎంతమంది ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డులు పొందడం గర్వకారణం అన్నారు. ఇట్టి కార్యక్రమంతో లయన్స్ క్లబ్, తాండల్ ట్రెజరర్ గౌరీశంకర్, జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ సల్లా దామోదర్, జిల్లా చైర్మన్ పి బస్వరాజ్,బసనప్ప, జయంత్,ఉపాధ్యాయులు జయశ్రీ,స్వప్న కుమారి, భాగ్యశ్రీ, భానుప్రకాష్, నర్సింలు, గ్రామపెద్దలు, యువకులు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తుల్జమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు,

## కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తుంది

- కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజల సంక్షేమం కోసం కొనసాగిస్తున్న పథకాలలో కేంద్రం వాటా ఎంత అనేది తేల్చి చెప్పడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు



**యాలాల్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయ కులు చేస్తున్న కుటీల రాజకీయాలు మానుకోవాలని బిజెపి యాలాల మండల అధ్యక్షులు శివకుమార్ అన్నారు. లక్ష్మి నారాయణపూర్ చౌరస్తాలో బిజెపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉంది కూడా ఆ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు ట్రాన్స్ఫార్మర్లు అందించిన విషయంలో కేంద్ర ప్రభుత్వం సహాయం అన్నారు, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోను కూడా కేంద్ర ప్రభుత్వం వాటా జరగడం లేదని అన్నారు ఉపాధి హామీ పథకం కింద అనేక గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది కూడా కేంద్ర ప్రభుత్వం మేనని ఈ విషయాన్ని దోకబాజే రాజకీయాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు ఇటువంటి రాజకీయ మానుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాములు నాయక్ బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -06:( ప్రజా జ్యోతి)
నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం అవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు



పట్టా భూముల రికార్డుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని తెలిపారు.
జిల్లాలో గ్రామ పంచాయతీలకు గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించిందని, వీరు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందించాలని, ఎక్కడా అవకతవకలకు పాల్పడటానికి వీలు లేదని స్పష్టం చేశారు.
సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని , గ్రామ పాలన అధికారుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు.
3 సంవత్సరాల తర్వాత రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏ, జూనియర్ అసిస్టెంట్లు తిరిగి మాతృ శాఖ (రెవెన్యూ) రావడం జరుగుతుందని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి , జీ.పి.ఓ. లు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఇన్చార్జిగా కునమల్ల చంద్రయ్య

చొప్పదండి, సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి):
మాల మహానాడు చొప్పదండి నియోజకవర్గం ఇన్చార్జిగా మండల మాల మహానాడు అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య నియమితులయ్యారు. ఈ మేరకు



రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కాడ శంకర్ ఈ నియామకాలు చేపట్టారు. నియోజకవర్గ ఇన్చార్జిలు సోమవారం నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు జిల్లా నాయకుడు దామెరసత్యం, బొల్లం వెంకటస్వామి, పల్నాటి చంద్రయ్య, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 8న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ముట్టడి

**జాతీయ మాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబశివరావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 6
సెప్టెంబర్ 8 సోమవారం రోజున జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను వర్గీకరణతో మాలలు



మాల ఉపకులాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు దూరం అవుతున్నారని 99 జీవోను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పలు డిమాండ్లతో ముట్టడించనున్నట్లు శనివారం రోజున ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి మాలలు మాల ఉపకులాస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈయన వెంట జాతీయమాల మహానాడు మాదాసి చంద్రు చెవుల రాజయ్య గీస రాజు దాసరి రాజయ్య బూడుతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జీవిత విజయానికి ధృఢ సంకల్పమే అడ్డుగోడలను అధిగమించే దీపస్తంభం

గోల్లపల్లి, సెప్టెంబర్ 06, ప్రజాజ్యోతి
సమాజంలో ప్రతి ఒక్క యువకుడు, యువతి మనసులో విజయకాంక్ష ఒకచిగురుమొలకలాగఉప్పొంగుతూ ఉంటుంది అయితే ఆ విజయాన్ని పొందడానికి మనకు అవసరమైనది కేవలం కలలు కనడం కాదు, ఆ కలలను నిజం చేయగలధృఢసంకల్పం,నిరంతరమైన ప్రయత్నం, అచంచలమైన విశ్వాసం గెలవడానికి మాత్రమే ప్రయత్నించాలి గానీ, గెలుస్తామా లేదాఅనిముందేతనిఖీచేసుకోవడానికి ఎప్పుడూ ప్రయత్నించకూడదు. ఎందుకంటే లోపం లేని ప్రయత్నం గొప్ప విజయాలను అలవోకగా అందిస్తుంది. అసలు మనం కలలు కంటేనేమనజీవితంరూపుదిద్దుకుంటుంది. కలలు కన్నవారికి మాత్రమే కలగన్న జీవితం లభిస్తుంది.
ఒక చిన్న మొక్కను నేలలో నాటినప్పుడు అది



పెద్ద చెట్టుగా ఎదగాలంటే వర్షాలు, ఎండలు, గాలులు, తుఫానులు అన్నీ భరించాల్సిందే అలాగే మన జీవిత పయనం కూడా అడ్డంకులు, కష్టసుఖాలు, ఒడిదుడుకులతో నిండి ఉంటుంది కానీ అవన్నీ మన మనసునుగట్టిగాతీర్చిదిద్దేశిక్షణలాంటివిగొప్పగాకో రుకుంటేనేకోరుకున్నది లభిస్తుంది. నిరంతరమూ మన ప్రయత్నం లక్ష్యం వైపే ఉంచాలి. అప్పుడు మనం కలగన్న జీవితం తప్పక లభిస్తుంది ఇది తథ్యం ధృఢ సంకల్పంతో ప్రయత్నించే వారిని చూసి ఓటమి ఆమడ దూరం పారిపోతుంది యువతకు ఒక స్పష్టమైన సందేశం ఏమిటంటే మీరు కలలు కనండి ఆ కలలను సాధించే మార్గంలో విరమించకండి చిన్నచిన్న వైఫల్యాలు వచ్చినా నిరాశ చెందవద్దు అవి విజయానికి పునాదిరాళ్లు మాత్రమే కష్టాలు మనల్ని కదలగొట్టడానికి రాకపోవు మనల్ని మరింత గట్టి మనసుతో తీర్చిదిద్దడానికే వస్తాయి ఆ అడ్డంకులను భరించగలిగినవారే నిజమైన విజేతలు.కాబట్టి, యువకులు కష్టాలను ఎదుర్కోవడానికి వెనుకాడకుండా ముందడుగు వేయాలి జీవితంలో విజయం అనేది ఒక్కసారిగా రాదు,అది నిరంతర ప్రయత్నం, కష్టనష్టాల ఫలితం. మీరు ఓటమిని తాత్కాలిక అడ్డంకిగా మాత్రమే భావించాలి శాశ్వత పరాజయంగా కాదుధైర్యం, నమ్మకం, క్రమశిక్షణ, కఠోర సాధన కలిసివస్తే, మీ జీవితం మీరు కోరుకున్న శిఖరాలను చేరుతుంది.ఈ తరహా ఆత్మవిశ్వాసం, సంకల్పం యువతలో చిగురించితేనే మన సమాజంముందుకుదూసుకుపోతుంది కాబట్టి, ప్రతి యువ మనసులో నిప్పుకణంలా ఒకే ఆలోచన ఎప్పటికీ వెలుగుతుండాలి నిరంతర కృషి, ధైర్యం, ధృఢ సంకల్పం ఉంటే ఏ అడ్డంకీ మనల్ని ఆపలేను
అనంతుల భూమయ్య
సామాజిక కార్యకర్త, కౌన్సిలర్, సనాతన ధర్మ విశ్వాసి,
గోల్లపల్లి

## మనసును గెలుచుకో సనాతన విలువలను నిలుపుకో

గోల్లపల్లి, సెప్టెంబర్ 06, ప్రజాజ్యోతి
గోల్లపల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జన మహోత్సవం శాంతియుతంగా ఐక్యభావంతో జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సామాజిక కార్యకర్త అనంతుల భూమయ్య గారు యువ భారతీయులకు విలువైన సందేశాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూమనసును గెలుచుకోవడం అనేది జీవితంలో గొప్ప గుణం. మనసును గెలుచుకున్నవారు ఇతరుల ఆనందాన్ని పంచుకుంటారు, వారి కన్నీళ్ల వెనక దాగిన బాధను అర్థం చేసుకుంటారు. కానీ మనపై అభిమానం లేని వారు ప్రతి మాటలోనూ తప్పే వెతుకుతారు. ఇలాంటివి సహజమే, కాని మనం మాత్రం సహనంతో, క్షమతో, దయతో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.
ఆయన మరింతగా మాట్లాడుతూ, ప్రపంచం ఇప్పుడు ఒకే గ్రామంలా మారిందని, ఈ "గ్లోబల్ విలేజ్"లో భారతీయ యువత ప్రత్యేకతను నిలబెట్టేది మన సనాతన విలువలేనని వివరించారు. సత్యం, అహింస, దయ, గౌరవం, మానవత్వం వంటి విలువలు శాశ్వతమైనవని, వాటిని విడిచిపెడితే



మనకంటూ ఒక గుర్తింపు ఉండదని హెచ్చరించారు. యువ భారతీయులు ఎక్కడ ఉన్నా స్వదేశంలోనా, విదేశాల్లోనా తమ మాటల్లో, ప్రవర్తనలో, జీవన విధానంలో ఈ విలువలు ప్రతిబింబించాలని పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జన మహోత్సవం సందర్భంలో భూమయ్య గారు మనసును గెలుచుకో సనాతన విలువలను నిలుపుకో అన్న నినాదాన్ని అందించారు. ఆయన అభిప్రాయం ప్రకారం ఈ నినాదం కేవలం ఒక స్లోగన్ మాత్రమే కాదు, అది జీవన మార్గదర్శకం. మనసును గెలుచుకోవడం వ్యక్తిగత విజయానికి పునాది, సనాతన విలువలను నిలబెట్టడం సమాజానికి, దేశానికి, ప్రపంచానికి ఇచ్చే గొప్ప బహుమతి. యువత ఈ రెండు మార్గాల్లో నడిస్తే, రేపటి తరాలు భారతీయ సంస్కృతిని గర్వకారణంగా నిలబెడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఓటమి గెలుపుకు పునాది కన్నీళ్లు స్ఫూర్తికి నాంది

### ప్రపంచ గ్రామంలో యువత బలంగా నిలవాల్సిన మార్గం

జగిత్యాల, సెప్టెంబర్06,ప్రజాజ్యోతి
జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణం ఆ ప్రయాణంలో మనం ఎదుర్కొనే ప్రతి ఘటనే మనకు బోధనల్ని ఇస్తుంది కొన్నిసార్లు అవి నవ్వుల రూపంలో వచ్చి మన హృదయాన్ని పరిపూర్ణం చేస్తాయి మరికొన్నిసార్లు అవి కన్నీళ్ల రూపంలో వచ్చి మనలోని లోతైన బలం, ఓపిక, సమగ్రతను తెలియజేస్తాయి నిజానికి సంతోషం నేర్పలేని ఎన్నో విషయాలను కన్నీళ్లు నేర్పుతాయి గెలుపు నేర్పలేని పాఠాలను ఓటమి నేర్పిస్తుంది మోసాలు, విపత్తులు మనకు జాగ్రత్త, జ్ఞానం, జీవితానుభవాన్ని ఇస్తాయి. ఇవన్నీ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికిమార్గదర్శకాలు మనిషి అనుభవాలను పునర్మూల్యాంకనం చేసుకోవాలి విజయాన్ని సాధించినప్పుడు అభినందనలు, కీర్తి, శాలువాలు లభిస్తాయి కాని ఓటమి మనను ఒంటరిగా చేస్తుంది అదే ఒంటరి సమయం మనలో నిజమైన ప్రశ్నలను తల్లి నేను ఎవరు? నా బలహీనతలు ఏమిటి? నా లక్ష్యం కోసం ఎంత నిబద్ధత ఉంది? ఓటమి మనకు తెలియజేస్తుంది గెలుపు మార్గమే కాదు, సంబంధాల విలువను, విశ్వసనీయతను కూడా ఆనందంగురించిమనఅభిప్రాయాల్లో కూడా మార్పు అవసరం పెద్ద విందులు, పండగలు ఒక క్షణిక సంతోషాన్ని ఇస్తాయి కాని స్థిరమైన ఆనందాన్ని ఇవ్వవు నిజమైన ఆనందం చిన్న విషయాల్లో దొరుకుతుంది ఆకలి తీర్చిన నాలుగు పచ్చడి మెతుకులు, కష్ట సమయంలో ఒక స్నేహితుడి అండ ఒక పరామర్శ మాట యువత తెలుసుకోవాల్సింది స్థిరమైన ఆనందం విలాసవంతమైన సాధనాల్లో కాకుండా, సాధారణ జీవితంలో సంతృప్తిలో ఉందని స్నేహం అనేది అద్భుతమైన బంధం కానీ ప్రతీ స్నేహం నిజమైనది కాదు అవసరం కోసం చేరిన సంబంధాలు తాత్కాలికం ప్రపంచ గ్రామంలో యువత ఎన్నో కొత్త పరిచయాలు చేసుకుంటుంది కానీవిశ్వసనీయత, సహాయంచేసేమనసువిపత్కాలంలో నిలిచే ధైర్యం వంటి లక్షణాలను చూసి స్నేహితులను ఎంచుకోవాలి మోసపోయినఅనుభవంబాధాకరమే అయినా అది గొప్ప పాఠం మోసమే మనకు జాగ్రత్త, పరిశీలన, భవిష్యత్తులో తప్పులుచేయకుండా నిలిపే శక్తి ఇస్తుంది ఓటమిని దురదృష్టంగా కాకుండా పునాది మెట్టుగా చూడాలి అది మనకు తప్పుల్ని గుర్తు చేస్తుంది సరిదిద్దుకునే అవకాశాన్ని ఇస్తుంది ప్రతి ఓటమి తర్వాత విశ్లేషణ, పునరుద్ధరణ, కొత్త ప్రణాళిక ఇవి విజయాన్ని సులభం చేస్తాయి యువత చిన్న లక్ష్యాలను నిర్ణయించి, ఒక్కొక్కటిగా సాధించాలి. ప్రతిసారీ నేర్చుకున్న పాఠాన్ని గుర్తించి ముందుకు సాగాలి ప్రపంచ గ్రామంలో పోటీ తీవ్రం యువతకు భయం కాకుండా అది ప్రేరణ కావాలి స్వీయ ఆధారితత, నిరంతర అభ్యాసం, నైపుణ్యాల పెంపకం ప్రధానమైనవి. సమస్య పరిష్కార శక్తి, సమన్వయం, క్రియాశీలక దృష్టి ప్రపంచస్థాయిలో నిలబెడతాయి. ఆత్మవిశ్వాసం మాటల్లో కాదు చర్యల్లో కన్పిస్తుంది ఒక చిన్న మొదలు ధైర్యానికి నాంది ప్రతి రోజు ఒక చిన్న కృషి, ఒక సమస్య పరిష్కారం విశ్వాసాన్నిపెంచుతుంది స్వీయ పరామర్శ, మెంటార్ మార్గదర్శనం, ఆర్థిక పొదుపు, శారీరక మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ ఇవన్నీ స్థిరమైన బలం ఇస్తాయి. ప్రపంచ గ్రామంలో భిన్న సంస్కృతులు ఉంటాయి కానీ మన విలువలు మన గుర్తింపు నైతికత, సేవాభావం, నిజాయితీ ఇవే మన నిజమైన సంపద వీటిని కాపాడుకోవడమే విజయానికి అసలైన



ప్రమాణం మొత్తానికి, ప్రతి కన్నీటి బొట్టు, ప్రతి ఓటమి, ప్రతి మోసం ఒక పాఠమే వాటిని శ్రద్ధగా విని, బలంగా నిలవండి. గెలుపు ప్రసిద్ధిని ఇస్తుందిబీ ఓటమి బలాన్ని ఇస్తుంది కన్నీళ్లు బలహీనత కావు అవి స్ఫూర్తి నాంది యువత ఈ మార్గాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగితే, ప్రపంచ గ్రామంలో వారు స్థిరంగా, ధైర్యంగా, గర్వంగా నిలబడగలరు

సి హెచ్. కాశీ విశ్వనాథ్

ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,
తెలంగాణ బ్రాంచ్
జాయింట్ సెక్రటరీ, ఆల్ ఇండియా ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరమ్.

## ఓటమి గెలుపుకు పునాది కన్నీళ్లు స్ఫూర్తికి నాంది

**ప్రపంచ గ్రామంలో యువత బలంగా నిలవాల్సిన మార్గం**

జగిత్యాల, సెప్టెంబర్06,ప్రజాజ్యోతి
జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణం ఆ ప్రయాణంలో మనం ఎదుర్కొనే ప్రతి ఘటనే మనకు బోధనల్ని ఇస్తుంది కొన్నిసార్లు అవి నవ్వుల రూపంలో వచ్చి మన హృదయాన్ని పరిపూర్ణం చేస్తాయి మరికొన్నిసార్లు అవి కన్నీళ్ల రూపంలో వచ్చి మనలోని లోతైన బలం, ఓపిక, సమగ్రతను తెలియజేస్తాయి నిజానికి సంతోషం నేర్పలేని ఎన్నో విషయాలను కన్నీళ్లు నేర్పుతాయి గెలుపు నేర్పలేని పాఠాలను ఓటమి నేర్పిస్తుంది మోసాలు, విపత్తులు మనకు జాగ్రత్త, జ్ఞానం, జీవితానుభవాన్ని ఇస్తాయి. ఇవన్నీ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికిమార్గదర్శకాలు మనిషి అనుభవాలను పునర్మూల్యాంకనం చేసుకోవాలి విజయాన్ని సాధించినప్పుడు అభినందనలు, కీర్తి, శాలువాలు లభిస్తాయి కాని ఓటమి మనను ఒంటరిగా చేస్తుంది అదే ఒంటరి సమయం మనలో నిజమైన ప్రశ్నలను తల్లి నేను ఎవరు? నా బలహీనతలు ఏమిటి? నా లక్ష్యం కోసం ఎంత నిబద్ధత ఉంది? ఓటమి మనకు తెలియజేస్తుంది గెలుపు మార్గమే కాదు, సంబంధాల విలువను, విశ్వసనీయతను కూడా ఆనందంగురించిమనఅభిప్రాయాల్లో కూడా మార్పు అవసరం పెద్ద విందులు, పండగలు ఒక క్షణిక సంతోషాన్ని ఇస్తాయి కాని స్థిరమైన ఆనందాన్ని ఇవ్వవు నిజమైన ఆనందం చిన్న విషయాల్లో దొరుకుతుంది ఆకలి తీర్చిన నాలుగు పచ్చడి మెతుకులు, కష్ట సమయంలో ఒక స్నేహితుడి అండ ఒక పరామర్శ మాట యువత





తెలుసుకోవాల్సింది స్థిరమైన ఆనందం విలాసవంతమైన సాధనాల్లో కాకుండా, సాధారణ జీవితంలో సంతృప్తిలో ఉందని స్నేహం అనేది అద్భుతమైన బంధం కానీ ప్రతీ స్నేహం నిజమైనది కాదు అవసరం కోసం చేరిన సంబంధాలు తాత్కాలికం ప్రపంచ గ్రామంలో యువత ఎన్నో కొత్త పరిచయాలు చేసుకుంటుంది కానీవిశ్వసనీయత, సహాయంచేసేమనసువిపత్కాలంలో నిలిచే ధైర్యం వంటి లక్షణాలను చూసి స్నేహితులను ఎంచుకోవాలి మోసపోయినఅనుభవంబాధాకరమే అయినా అది గొప్ప పాఠం మోసమే మనకు జాగ్రత్త, పరిశీలన, భవిష్యత్తులో తప్పులుచేయకుండా నిలిపే శక్తి ఇస్తుంది ఓటమిని దురదృష్టంగా కాకుండా పునాది మెట్టుగా చూడాలి అది మనకు తప్పుల్ని గుర్తు చేస్తుంది సరిదిద్దుకునే అవకాశాన్ని ఇస్తుంది ప్రతి ఓటమి తర్వాత విశ్లేషణ, పునరుద్ధరణ, కొత్త ప్రణాళిక ఇవి విజయాన్ని సులభం చేస్తాయి యువత చిన్న లక్ష్యాలను నిర్ణయించి, ఒక్కొక్కటిగా సాధించాలి. ప్రతిసారీ నేర్చుకున్న పాఠాన్ని గుర్తించి ముందుకు సాగాలి ప్రపంచ గ్రామంలో పోటీ తీవ్రం యువతకు భయం కాకుండా అది ప్రేరణ కావాలి స్వీయ ఆధారితత, నిరంతర అభ్యాసం, నైపుణ్యాల పెంపకం ప్రధానమైనవి. సమస్య పరిష్కార శక్తి, సమన్వయం, క్రియాశీలక దృష్టి ప్రపంచస్థాయిలో నిలబెడతాయి. ఆత్మవిశ్వాసం మాటల్లో కాదు చర్యల్లో కన్పిస్తుంది ఒక చిన్న మొదలు ధైర్యానికి నాంది ప్రతి రోజు ఒక చిన్న కృషి, ఒక సమస్య పరిష్కారం విశ్వాసాన్నిపెంచుతుంది స్వీయ పరామర్శ, మెంటార్ మార్గదర్శనం, ఆర్థిక పొదుపు, శారీరక మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ ఇవన్నీ స్థిరమైన బలం ఇస్తాయి.
ప్రపంచ గ్రామంలో భిన్న సంస్కృతులు ఉంటాయి కానీ మన విలువలు మన గుర్తింపు నైతికత, సేవాభావం, నిజాయితీ ఇవే మన నిజమైన సంపద వీటిని కాపాడుకోవడమే విజయానికి అసలైన ప్రమాణం మొత్తానికి, ప్రతి కన్నీటి బొట్టు, ప్రతి ఓటమి, ప్రతి మోసం ఒక పాఠమే వాటిని శ్రద్ధగా విని, బలంగా నిలవండి. గెలుపు ప్రసిద్ధిని ఇస్తుందిబీ ఓటమి బలాన్ని ఇస్తుంది కన్నీళ్లు బలహీనత కావు అవి స్ఫూర్తి నాంది యువత ఈ మార్గాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగితే, ప్రపంచ గ్రామంలో వారు స్థిరంగా, ధైర్యంగా, గర్వంగా నిలబడగలరు
సి హెచ్. కాశీ విశ్వనాథ్
ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,
తెలంగాణ బ్రాంచ్
జాయింట్ సెక్రటరీ, ఆల్ ఇండియా ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరమ్.

## సెప్టెంబర్ 8న ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-06:
పెద్దపెల్లి జిల్లాలో 48 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించేందుకు జాబితా సిద్ధం చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా పాఠశాల విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న 48 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించుటకు జాబితా విడుదల చేశామని అన్నారు. ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు సెప్టెంబర్ 8న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే సత్కార కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
-



# ప్రచురణార్థం

- తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి
- ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ,దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు,శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి



పరిశీలించారు. మంత్రి,అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు,ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉ పయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి.నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని,నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉ పయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉ పయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉ న్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని,రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని పూజల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా

సత్తుపల్లి సెప్టెంబర్06(ప్రజా జ్యోతి)

పట్టణంలోని వేంసూర్ రోడ్ లో గల తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా,తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు



డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి, ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాపీ వర్కర్స్ యూనియన్ ఒక తాటిపై ఉండటం వలన, వినాయక ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని, వందలమంది భక్తులు అన్నదానంలో పాల్గొనటం అభినందనీయమని అన్నారు. నిమజ్జనం కూడా ప్రశాంతంగా చేసుకోవాలని, గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ నిమగ్నానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

### అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా %చ%అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం,బందోబస్తులో పోలీస్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా



భక్తులు,సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్ నేపథ్యంలో సిబ్బందికి అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ, మున్సిపల్ , పంచాయతీ రాజ్ , మత్స్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు. ఊరేగింపు, నిమజ్జనాల సమయంలో మద్యం సేవించడం,సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరుగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేశారు. భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఏసీపీ సాంబారాజు,సుశీల్ సింగ్, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

### వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

### ముస్తఫానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వసతుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణీలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా



అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం,ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. టిబి సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్ర భవన పరిస్థితి ని, ఏమైనా మరమ్మత్తులు అవసరమున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కె. రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్థిక లావాదేవిలతో ఒకరు మృతి


**-మాజీ మున్సిపల్ చైర్మన్ కారణమంటూ మృతుని బంధువుల ఆరోపణ**
**-మృతదేహంతో డివి ఇంటి ముందు ఆందోళన**
**-రూ. 1. 5 కోట్లకు పైగా డబ్బులు ఇవ్వాలంటున్న వైనం**
**-పరారీలో మాజీ మున్సిపల్ చైర్మన్ డివి**

ఇల్లందు, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి:

ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలకు కనీసం విలువ లేకుండా పోతుందనేది వాస్తవం. ఇదే కోవలో గత కొన్ని ఏళ్లుగా తనకు అన్ని విధాలుగా ఆర్థికంగా అండగా ఉన్న వ్యక్తికే వెన్నుపోటు పొడిచి సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన ఉ దంతమిది. ఎక్కడో ఒక మారుమూల గ్రామంలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ ఎంతో కొంత ఆర్థికంగా బలోపేతం అవుతూ, ఎందరికో ఆదర్శంగా నిలవాలనుకున్న ఆయన ఆశయం వృథా అయిందనేది వాస్తవం. ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన గడిపర్తి శ్రీనివాస్ కు సుమారుగా గత 20 ఏళ్లుగా పైగా సాన్నిహిత్యం ఉండడంతో, ఏదో విధంగా ఆర్థికంగా బలోపేతమైన గడిపర్తి శ్రీనివాసరావును అదే ప్రాంతానికి చెంది, ఇల్లందులో విద్యా సంస్థలను నెలకొల్పి రాజకీయ అరంగ్రేటం చేసి అనతి కాలంలోనే ఇల్లందు మున్సిపల్ చైర్మన్ అయినా దమ్మాలపాటి వెంకటేశ్వరరావును నమ్మి ఆర్థికంగా రూ. 1.5 కోట్లకు పైగా మోసం చేయడంతో మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం జరిగింది. తను నమ్ముకున్న వ్యక్తి ఆర్థికంగా నష్టం చేస్తున్నాడన్న విషయాన్ని జీర్ణించుకోలేక ఆ వ్యక్తి గడిపర్తి శ్రీనివాసరావు పడిన మనోవేదన ఎందరినో కంటతడి పెట్టించింది. రూ. 1.5 కోట్లకు పైగా ఇచ్చిన డబ్బులను తిరిగి ఇవ్వాలని అడిగినందుకు ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురి చేసినప్పటికీ తాను నమ్మిన వ్యక్తి ఎప్పటికీ మోసం చేయడమే మొండి నమ్మకంతో జీవనాన్ని కొనసాగిస్తున్నప్పటికి చివరకు తాను ఎప్పటికీ మోసపోయిన నమ్మిన వ్యక్తి తనని మోసం చేసిన విషయం తెలుసుకున్న ఆ వ్యక్తి గుండె అవిసేల బాధపడి తనువు చాలించాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.



తాను నమ్మిన వ్యక్తి దమ్మాలపాటి వెంకటేశ్వరరావు రూ. 1.5 కోట్లకు పైగా ఆర్థిక లావాదేవిల విషయంలో గత రోజున ఖమ్మంలో పంచాయతీ నిర్వహించగా ప్రముఖ సాహితీ జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎంసి నాగిరెడ్డి హాజరు కావడంతో తాను వస్తే పంచాయతీలో ఏమి మాట్లాడాలని మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపినట్లు మృతుడి సోదరుడు, సోదరి తెలిపారు. దీంతో వేరే ప్రత్యామ్నాయం లేక వారు నాగిరెడ్డిని ఆ పంచాయతీ నుండి బయటకు పంపినప్పటికి సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుకు వరుసకు సోదరుడైన దమ్మాలపాటి ప్రసాద్ గడపర్తి శ్రీనివాసరావును ఇల్లందుకు వస్తే నీ కాళ్లు విరగగొడతానని బెదిరించినట్లు శ్రీనివాసరావు సోదరి, సోదరుడు ఆరోపించారు. ఈ క్రమంలో తీవ్ర మనోవేదనకు గురైన గడిపర్తి శ్రీనివాసరావు ముందస్తుగా తన వాహనంలో తెచ్చుకున్న పురుగుల మందుతో కారేపల్లి మండలంలోని మొట్లగూడెం గ్రామంలో తన వ్యవసాయ క్షేత్రంలో మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తెల్లవారుజామున స్థానికుల సమాచారం రావడంతో అప్పటికే గడిపర్తి శ్రీనివాసరావు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఇల్లందు పట్టణంలోని మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఇంటికి తీసుకువచ్చి ఆందోళన నిర్వహించడంతో పాటు ఇంట్లో వాహనం, ఇంటిని కొంత ధ్వంసం చేసినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా డబ్బుల విషయం వల్లనే తమ సోదరుడు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. తమ సోదరుడికి, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుల మధ్య ఆర్థిక లావాదేవీలు ఉ న్నాయని, అవి పరిష్కారం కాకపోవడం వల్లనే మనోవేదనకు గురైనట్లు పేర్కొన్నారు. ఎన్ని సార్లు అడిగిన కానీ డబ్బులు ఇవ్వలేదన్నారు. విషయం తెలుసుకున్న ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను ఆధ్వర్యంలో సిఐ తాటిపాముల సురేష్ నేతృత్వంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి గడిపర్తి శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. కాగా గడపర్తి శ్రీనివాసరావు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు నుండి పలయానం చిత్తగించినట్లు సమాచారం. మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఎక్కడున్న పట్టుకొని కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలా ఎవరు మరో మారు మోసపోవద్దని, తగిన విధంగా బుద్ధి చెప్పాలని గడిపర్తి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కాగా మృతుడు గడిపర్తి శ్రీనివాస్ భార్య రమ ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## గణేష్ నిమగ్నానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

### అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా %చ%అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం,బందోబస్తులో పోలీస్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వాసవి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం



లేకుండా భక్తులు,సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్ నేపథ్యంలో సిబ్బందికి అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ, మున్సిపల్ , పంచాయతీ రాజ్ , మత్స్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు. ఊరేగింపు, నిమజ్జనాల సమయంలో మద్యం సేవించడం,సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరుగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేశారు. భక్తులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఏసీపీ సాంబారాజు,సుశీల్ సింగ్, సిఐ కరుణాకర్

## భద్రాద్రి కా మహారాజ్ వినాయకుడిని దర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాచలం, సెప్టెంబర్ 6,(ప్రజాజ్యోతి :

భద్రాచలం పట్టణంలోని భద్రాద్రి కా మహారాజ్ వినాయకుడిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు అందరికీ లభించాలని, భక్తి, ఐకమత్యం, సౌభ్రాతృత్వంతో జరుపుకునే ఈ ఉత్సవాలు సమాజంలో మంచి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. భద్రాచలం ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ఈ పండుగలు మరింత వైభవం చేకూరుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎస్పీతో పాటు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐ నాగరాజు కూడా స్వామివారి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసి, "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మార్మోగింది.



కమిటీ సభ్యులు పోలీసు అధికారులకు శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం అధికారులందరికీ ఆశీర్వచనం అందజేశారు. అధికారులు వినాయకుని మహిమ గురించి తెలియజేసి భక్తులు నిబద్ధతతో పాల్గొనడం సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు .

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

చర్ల, సెప్టెంబర్ 06:(ప్రజా జ్యోతి ):

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా చర్ల మండలంలో గల తేగడ శ్రీ సరస్వతి విద్యా నికేతన్ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు జరిగాయి . ఈ కార్యక్రమం లో విద్యార్థులే ఉ పాధ్యాయులుగా మారి తరగతి గదులకు విద్యార్థులు చూడముచ్చటగా ఉపాధ్యాయులలా వచ్చి వారే స్వయంగా టి ఎల్ ఎం లు తయారు చేసుకుని







తరగతి గదిలో మిగిలిన విద్యార్థులకు ఎంతో చక్కగా పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ఆ పాఠ్యాంశాలు లిఖిత మాట్లాడుతూ శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో ఏ కార్యక్రమం జరిగిన విద్యార్థుల అభివృద్ధికి ఉ పయోగపడేలా రూపొందించడం జరుగుతుంది అని అందులో భాగంగానే ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించామని ఉ పాధ్యాయులుగా మారిన ప్రతి విద్యార్థి కొన్ని అంశాలు ఎంచుకొని వాటికి సంబంధించిన టిఎల్ఎం ను రూపొందించి ప్రాక్టికల్ గ బోధించటం జరిగింది అని టిఎల్ఎం లను ఉపయోగించి చెప్పడం వల్ల బోధించిన విద్యార్థికి తరగతి గదిలో కూర్చున్న విద్యార్థికి కూడా ఈ అంశం ఎంతో చక్కగా అర్థమైంది అని ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు కూడా ఎంతో సంతృప్తి చెందారు అని వారి బోధించే సామర్థ్యా న్ని పెంపొందించుకున్నారు అని అన్నారు . ఇది విద్యార్థులకు మంచి అనుభవమని దీని ద్వారా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ఎంతగానో వృద్ధి చెందుతుందని ఇది మాకెంతో ఆనందం అని ప్రధాన ఉపాధ్యాయులు లిఖిత అన్నారు అన్నారు. అలానే ఈ టిఎల్ఎంలో తయారు చేయడానికి తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఎంతగానో సహకరించారని ఇటువంటివి ప్రోత్సహిస్తే ప్రతి విద్యార్థి కూడా ఎంతో గొప్పగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మహ్మద్ పీర్ బాబాన్ సబ్ ఉర్సు ఉత్సవాలు

### ఒంటెలు,గుర్రాల పై పీఠాధిపతిని ఊరేగింపు గంధం (సందల్)తో దర్గా వద్ద ప్రత్యేక పూజలు

సంగారెడ్డి(ప్రజాజ్యోతి): పుల్కల్ కుల మతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవలలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని,దేవుని కృపకు పాత్రులవుతాని దర్గా పీఠాధిపతి







మహమ్మద్ అబిద్ హుస్సేన్ సత్తారుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని సింగూర్ గ్రామం లోని దర్గా వద్ద గత రెండు రోజులు గా హజారత్ మహమ్మద్ బాబాన్ షా వలీ.(ర. హ) దాదా హజాద్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో వివిధ జిల్లాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు చేశారు. శనివారం సాయంత్రం పీఠాధిపతిని ఇంటి నుండి గంధం (సందల్) ఒంటెలు, గుర్రాల పైన కూర్చోబెట్టి బ్యాండ్ మేళాలతో గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. భక్తులతో కలసి ఆయన దర్గా వద్దకు చేరుకొని గంధం సంధాల్, రోజ్ వాటర్, గులాబీ పువ్వులతో దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సాయంత్రం యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించగా 18 టీములు పాల్గొన్నాయి. దీనిలో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి సంగారెడ్డి, ద్వితీయ బహుమతి సింగూర్ యువ చైతన్య టీంలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా రెడ్డి, దర్గా ఫీఠధాపతి ఇద్దరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టేకుర్ దర్గా ఇంతియాజ్ సాహెబ్, జహీరాబాద్ దర్గా హరుణ్ సాహెబ్, బోడ్మట్ పల్లి హషం సాహెబ్, సద్దాం సాహెబ్ కర్ణాటక, గౌస్ సాహెబ్ కర్ణాటక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గోవర్ధన్, రామచందర్ రెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్, వీరారెడ్డి, ఎర్ర గంగారాం, మధుసూదన్, ఎర్ర నాగరాజు, దత్తు, ఎర్ర వెంకట్, మన్నే విజయ్,చెన్నాగౌడ్, ఎర్ర శేఖర్, పి.యదయ్య, దర్గా కమిటీ మెంబెర్స్ సయ్యద్ అజ్మత్, నఖీబ్, ఖయ్యుమ్, ఇస్మాయిల్ సింగూర్ గ్రామ ప్రజలు తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చుతున్న చిన్నారులు

అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)



వినాయక చవితి పండుగ వచ్చిందంటే చాలు చిన్నారుల్లో ఎనలేని సంతోషాలు రేకెత్తుతాయి.గణేష్ నవరాత్రులు మొదలైన నాటినుండి నిమజ్జనం వరకు చిన్నారులు తాము విద్యనభ్యసిస్తున్న పాఠశాలకు మంగళం పాడి గణపయ్య మండపంలోని ఉదయం నుండి అర్ధరాత్రి వరకు ఆయన సన్నిధిలో గడుపుతూ మంగళ హారతులు అందిస్తూ ఆయన సన్నిధిలో తరిస్తుంటారంటే గణపయ్య పట్ల చిన్నారులకు ఎంత భక్తి ప్రవర్తులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అందుకే చిన్నారులకు గణపయ్య అంటే ఓ ప్రత్యేకమైన భక్తి. కొందరు చిన్నారులు బంక మట్టితో గణపయ్య ప్రతిమను తయారుచేసి ఆ ప్రతిమకే పూజలు చేస్తూ ఆత్మసంతృప్తి చెందుతారు. ఈ క్రమంలో ఇద్దరు చిన్నారులు ఘనపయ్య విగ్రహాన్ని చేతిలోకి తీసుకొని గంగమ్మ ఒడిలోకి చేర్చడానికి ఆసక్తి చూపుతూ ఇలా ముందుకు కదులుతున్నారు.

## ఫామ్‌హౌజ్‌లో కేసీఆర్ సుదీర్ఘ చర్చలు

మొదటిపేజీ తరువాయి..



ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# పేద ప్రజల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

గద్వాల, సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేద ప్రజల అభ్యున్నతి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసులు రెడ్డి అన్నారు.శనివారం గద్వాల పట్టణ సమీపంలోని దౌదర్పల్లి దగ్గర నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ళను మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ చేతుల మీదుగా గృహప్రవేశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ,ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలలో నిరుపేదలకు ఇల్లు కట్టించాలని తపన ఆనాటి ప్రభుత్వానికి లేదని ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేసిందని తెలిపారు.ప్రతి ఇంటికి ఐదు లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల మందికి ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు9కోట్లు మంజూరు చేశామని వాటి ద్వారా ఇల్లు నిర్మించుకుంటారని తెలిపారు.మహిళలను కోటీశ్వరులుగా చేయాలని తలంపుతో వారికి అనేక విధాలుగా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల విద్యుత్తు 500 గ్యాస్ సబ్సిడీ సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు.రుణమాఫీ కొరకు 21 వేల కోట్లు ఖర్చు చేశామని రైతులకు వరి పండిస్తే 500 బోనస్ అందజేసినట్లు తెలిపారు.అలాగే రైతు భరోసా ప్రతి పంటకు ఇస్తున్నామని తెలిపారు.ధరణితో ఇబ్బందులు





పడకుండా భూభారతి ప్రవేశపెట్టి రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జిపిఓ కేటాయించినట్లు ప్రతి మండలానికి 20 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించినట్లు మంత్రి తెలిపారు.ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,ముఖ్యమంత్రిచే ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందాలనే తలంపుతో మంత్రి శ్రీనివాసులు రెడ్డి కృషి చేశారని తెలిపారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినా పేదవారి సంక్షేమ పథకాలు ఆగరాదని ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఆనాడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా అనేకమంది రైతులకు మహిళా సంఘాలకు రుణాలు అందుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా నూతన గృహప్రవేశాలు చేసుకున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,గత పది సంవత్సరాల కాలంలో పేదలకు ఎలాంటి ఇల్లు నిర్మించలేదని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు.అలాగే విద్య ప్రతి ఒక్కరికి అందాలని 22,500 కోట్లతో ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఏళ్ళు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మహిళను కోటీశ్వరుడు గా చేసేందుకు వారికి పెట్రోల్ బంకులు ఇంకా ఇతర సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ బి ఎం సంతోషి మాట్లాడుతూ,75 కోట్లతో మొదటి దశ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 560 పూర్తి చేశామని రెండవ విడత 715 ఏళ్లు నిర్మించినట్లు తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో స్కూల్ కమిటీ హాల్ నిర్మించినట్లు సమీపంలోనే మెడికల్ కాలేజీ నర్సింగ్ కాలేజీ ఉన్నదని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్క లబ్ధిదారు సొంత ఇంటిని వారే నివసించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన సొంత ఇంటి కల నెరవేరిందని మంత్రులకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా అర్హులు ఎవరైనా ఉ



న్నా వారికి తప్పక ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి మొదటి విడతగా లక్ష రూపాయలు జమ చేస్తే వాటిని బ్యాంకర్లు అప్పు క్రింద జమ చేసుకుంటున్నారని దానిని పరిశీలించాలని మంత్రులకు తెలిపారు.త్వరలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అన్ని వసతులు కల్పిస్తామని మిగతా నిర్మించిన ఇళ్లను త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.లబ్ధిదారులందరూ కేటాయించిన గృహాలలో తప్పకుండా ఉండాలని,అద్దెకు ఇవ్వడం గానీ,అమ్ముకోవడం ఇలాంటి చర్యలకు పాల్పడితే మంజూరు రూములు రద్దు చేస్తామన్నారు.

అంతకుముందు మంత్రులకు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన వారితో మంత్రులు,కలెక్టర్,ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా తొమ్మిది కోట్ల రూపాయల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇండ్ల రుణాల క్రింద అందజేశారు,డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మంత్రులు పట్టాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు,హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు,ఆర్డీవో అలివేలు,మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ భావాలను అభినందిస్తున్నా..

మొదటిపేజీ తరువాయి..

భారత ప్రధాని మోడీతో మంచి స్నేహం ఉందని..ఆయన గొప్ప ప్రధానమంత్రి అని ట్రంప్ అన్నారు. ఇద్దరం ఎల్లప్పుడూ స్నేహితులమేనని చెప్పుకొచ్చారు. కాకపోతే ఈ ప్రత్యేక సమయంలో మోడీ చేస్తున్నదే తనకు నచ్చడం లేదన్నారు. కానీ ఇరు దేశాల మధ్య ఉన్న బంధం మాత్రం చాలా ప్రత్యేకమైందని వెల్లడించారు. చింతించాల్సిన పని లేదని.. అప్పుడప్పుడు విభేదాలు సహజంగా జరుగుతుంటాయని ట్రంప్ చెప్పుకొచ్చారు.చైనా కారణంగా భారత్, రష్యాను కోల్పోయామన్నారు. ఆ రెండు దేశాలు చైనా చీకటిలోకి వెళ్లిపోయామని ఇటీవల చైనాలో మోడీ–పుతిన్–జిన్‌పింగ్ కలిసి ఉన్న ఫొటోను తన సొంత సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్ చేశారు. దీనిపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ..మోడీ మంచి స్నేహితుడని..రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. భారత్‌పై ట్రంప్ ముందు 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకాలు విధించినట్లు బాంబ్ పేల్చారు. దీంతో భారత్‌పై అత్యధికంగా 50 శాతం సుంకం విధించినట్లైంది. దీంతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్.. మోడీపై వ్యాఖ్యలు చేయడం.. దానికి ప్రధాని సానుకూలంగా స్పందించడం భౌగోళికంగా రాజకీయ ప్రాధాన్యత సంతకరించుకుంది. మరోవైపు అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కావడం లేదని సమాచారం. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ద్వారా తెలుస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుందని అమెరికా భారత్‌పై అదనపు సుంకాలు విధించిన వేళ ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. యూఎన్ జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ సెప్టెంబర్ 9న ప్రారంభంకానుంది. ఇవి సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు కొనసాగనున్నాయి. ఇందులో సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి. కాగా ఈ సమావేశాల్లో బ్రెజిల్ దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ ఉన్నత స్థాయి జనరల్ చర్చకు, వక్తల సవరించిన తాత్కాలిక జాబితాను శు



క్రవారం విడుదల చేసింది. దాని ప్రకారం భారతదేశానికి ఒక 'మంత్రి' ప్రాతినిధ్యం వహిస్తారని ఉంది. దీంతో ప్రధాని మోదీ యూఎన్ సమావేశాలకు దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది.

జులైలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ప్రకారం, మోదీ సెప్టెంబర్ 26న జనరల్ డిబేట్‌లో ప్రసంగించాల్సి ఉంది. అయితే సెప్టెంబర్ 27న మోదీ స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రసంగించనున్నారని సమాచారం. ఇది తుది షెడ్యూల్ కానందున యూఎన్ సమావేశాల ప్రారంభానికి ముందు కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. కాగా ఈ సమావేశాల్లో చైనా, ఇజ్రాయెల్ ,పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాధినేతలు సెప్టెంబర్ 26న ప్రసంగించనున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఏటా సెప్టెంబర్‌లో ఉన్నత స్థాయి సమావేశాలు ప్రారంభమౌతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 22న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడం అనే సమావేశంతో ఈ సెషన్ ప్రారంభమౌతుంది. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ద్వైపాక్షిక సమావేశం కోసం మోదీ అమెరికాకు వెళ్లారు. వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ భేటీ అయ్యారు. రష్యా నుంచి భారత్ అధికంగా చమురు దిగుమతి చేసుకుంటోందని ట్రంప్ భారత్‌పై 50శాతం సుంకాలు విధించారు. దీంతో కొద్దికాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజాగా షాంఘై శిఖరాగ్ర సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ భేటీ అయ్యారు. ఎస్‌సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ప్రధాని మోదీ పాల్గొన్నారు. దీనిపై ట్రంప్ స్పందించారు. తమ దేశంపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా రష్యా అధ్యక్షుడు అమెరికా విధిస్తున్న సుంకాల గురించి తాజాగా ప్రస్తావించారు. భారత్, చైనా వంటి దేశాలపై సుంకాల పేరుతో చర్యలు తీసుకోవడం కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని వివర్శించారు. ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులను అణగదొక్కడానికి, ట్రంప్ సర్కార్ ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. చైనాలో జరిగిన సైనిక కవాతులో పాల్గొన్న పుతిన్ అనంతరం మీడియాతో మాట్లాడారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు. మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో ఇండియా–ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర కొనసాగించాలని కూడా నిర్ణయించినట్టు–చెప్పారు. కాగా, 2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సుకు హాజరుకావాలని మాక్రాన్‌తో జరిపిన సంభాషణల్లో మోదీ ఆహ్వానించారని, మాక్రాన్ అంగీకరించినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ శాంతి, సుస్థిరత కోసం ఇరుదేశాలు ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ, కలిసి పనిచేయాలని కూడా ఉభయనేతలు నిర్ణయించినట్టు– పేర్కొంది. గత నెల రోజుల్లో మోదీ–మాక్రాన్ ఫోనులో సంభాషించుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 21 మోదీకి మాక్రాన్ ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో ఇజ్రాయెల్–హమాస్ ఘర్షణలపై శాంతియుత పరిష్కారం కనుగొనే విషయంపై చర్చించారు. అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యం ఏర్పడింది.

## ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్

మొదటిపేజీ తరువాయి..

విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కార ప్రదానం చేశారు. పుష్ప–2, కల్కి(ఔశ) చిత్రాలకు నాలుగు విభాగాల్లో అవార్డులు వరించాయి. సైన్స్ ఫిక్షన్ జానర్‌తో తెరకెక్కి ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటు–డిగా అల్ల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు. ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా విభాగంలో వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ పురస్కారం అందుకున్నారు.




## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

మొదటిపేజీ తరువాయి..

చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారు జామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు.

## కెనడా నుంచే ఖలిస్థాన్ గ్రూపులకు నిధులు

మొదటిపేజీ తరువాయి..

హమాస్, హెజ్‌బొల్లా వంటి మిలిటెంట్లకు కూడా తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయంటూ నివేదికలో పేర్కొంది. విరాళాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, హత్యల ద్వారా ఉగ్రసంస్థలు నిధులు పొందుతున్నాయని కెనడా ఆర్థిక శాఖ నివేదిక వెల్లడించింది. విరాళాలను ఆ సంస్థలు దుర్వినియోగపరుస్తున్నాయని పేర్కొంది. తమ కార్యకలాపాల కోసం ఉగ్రసంస్థలు వివిధ రకాల పద్ధతులు అనుసరిస్తుంటాయని తెలిపింది. క్రిప్టో కరెన్సీ, క్రౌడ్ ఫండింగ్ ద్వారా కూడా నిధుల సేకరిస్తుంటాయని తెలిపింది. భారత్‌లో విధ్వంసం సృష్టించేందుకు ఖలిస్థానీ అతివాద గ్రూపులు కెనడా కేంద్రంగా వ్యూహాలు అమలు చేస్తున్నాయని ఈ ఏడాది మొదట్లో కెనడా నిఘా విభాగం తన నివేదికలో పేర్కొంది. 'హింసాత్మక మార్గాల ద్వారా పంజాబ్‌ను స్వతంత్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కృషి చేస్తూ కెనడా సహా పలు దేశాల్లో నిధులు సేకరిస్తున్నారని తెలిసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967